# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
## ANDHRA PRADESH
## LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, మార్చి 9 , 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము III, నంబరు. 1

వికృతి నామ సం. ఫాల్గుణ శు. 4

**WEDNESDAY, THE 9TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME III, NO. 1**

**18 PHALGUNA, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | : | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధవారం, మార్చి 9, 2011

### విషయ సూచిక

* * * * *

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

3. అర్జీల సమర్పణ

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. లఘు చర్చః

   నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి.

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2011, మార్చి 9వ తేది, బుధవారం**
**పధ్నాల్గవ సమావేశపు పదమూడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

* * * * *

MR. CHAIRMAN: Now Question hour. Today, I have received three adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding the Constitution of a Joint Legislature Committee on the findings of the Income Tax Department regarding misuse of Powers in alloting Government assets and getting Crores of rupees of Black Money for the Management of Saakshi Media is disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to discuss about the irregularities in implementation of Mid-Day Meals Scheme and to release the funds is disallowed.

The third and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the problems of Contractors and Workers due to non-payment of bills for the Mid-Day Meal Scheme in Government Schools and also non-payment of wages to Helper-cum-Cooks since November 2010 is also disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు ( విశాఖపట్టణం ): అధ్యక్షా, జగతి పబ్లికేషన్సుకు సంబంధించి ఒక ఆర్డర్ లోకి తీసుకురండి, చర్చ చేద్దాం అన్నారు. మీరు చర్చకు అనుమతిస్తే మేమొక నోటీసు ఇస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ఇవ్వండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకం ఐడియల్‌గా పెట్టారీరాష్ట్రంలో. మంచి పథకం. పేదవాళ్లకి, చదువుకునేవారికి చాలా ఉపయోగపడుతుంది. కానీ unfortunately నాలుగైదు నెలలుగా ఈ పథకానికి ఇచ్చేటువంటి బిల్లులు పెండింగు పెడుతున్నారు. ఒక్కొక్క విధ్యార్థిమీద నాలుగురూపాయల పదిహేడు పైసలు ఖర్చు పెడుతున్నామని చెపుతున్నారు. ధరలు బాగా పెరిగినవి. గతంలో ఏడెనిమిది రూపాయలవరకూ పెంచాలని అడిగాము. ఏడెనిమిది రూపాయలు పెంచుతూ ఎప్పటికప్పుడు బిల్లుల పెండింగు పరిష్కారం చేస్తే, విద్యార్థులకు ఉపయోగపడుతుంది. దీనివల్ల హాజరు పెరుగుతుంది. చదువు సంధ్యలు వస్తాయి. విద్య ప్రాథమిక హక్కు అనే దానికి ఇది తోడ్పడుతుంది. అందుకని దయచేసి చర్చించడానికి అవకాశం ఇవ్వమని కోరుతున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఒక వాయిదా తీర్మానము ఇచ్చాము. బిల్లుల సక్రమంగా చెల్లించడంలేదు. బిల్లులు ఎక్కడా పెండింగు లేవని మంత్రిగారు చెప్పారు. కానీ పత్రికల్లో ప్రభుత్వం నుంచి రూ.200 కోట్లు బకాయిలు, అధికార వర్గము నుంచి రూ.100 కోట్లు బకాయిలు వున్నట్లు కథనాలు వస్తున్నాయి. మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చేదే తక్కువ. మనిషికి నాలుగు రూపాయల పదిహేడు పైసలు. ఆ ఇచ్చేది కూడా నాలుగునెలలకి ఐదు నెలకి కూడా ఇవ్వట్లేదు. బయట ఉద్దర తెచ్చి దివాళా ఎత్తి, భోజనము పెట్టలేక బజార్లో కొచ్చే పరిస్థితి ఉంది. ఈ విషయమై ముఖ్యమంత్రిగారిని కలవాలంటే అపాయింటుమెంటు ఇవ్వలేదని తెలిసింది సార్. సంబంధిత మంత్రిగారిని కూడా కలిసారు. మంత్రిగారు మేము ఆర్డర్లు ఇస్యూ చేశాము కానీ ట్రెజరీలో డబ్బులు ఇవ్వడంలేదు అంటారు. దీనిపైన గవర్నమెంటు జోక్యం చేసుకోవాలి. ఇంకో విషయం అధ్యక్షా, వంటశాలలకు రూ.60,000/- మంజూరు చేశారు. కానీ వంటశాలలు ఎక్కడా పూర్తికాలేదు మొండి గోడలు మాత్రమే వున్నాయి.

MR.CHAIRMAN: Discussion postponed. నాగేశ్వరరావుగారు చెప్పిన మాటే మీరు చెపుతున్నారు. I will post it అని చెపుతున్నానుకదా. మళ్ళీ మళ్ళీ చెపుతారు. క్వశ్చన్స్ చాలా ఉన్నాయి. First question is postponed with the request of the Hon'ble Members.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ఇది చాలా సీరియస్ ఇస్యూ సార్.

MR.CHAIRMAN : Now, Question No.112 (5413).

<u>బార్లలో ఆర్కెస్ట్రా పై నిషేధం ఉన్నా అనుమతించుట</u>

LCQ No. 5413 (112)

SRI M.S.PRABHAKAR RAO,

Will the Hon'ble Minister for Home be pleased to state :

a) Whether it is a fact that the Bars in Cyberabad limits are allowed to have Orchestra and dances when the same is prohibited in Hyderabad limits;

b) If so, the reasons therefore?

GOVERNMENT OF ANDHRA PRADESH
MINISTER FOR HOME (LEGAL.II) DEPARTMENT
(SMT.SABITA INDRA REDDY)

a) No, Sir.

b) Does not arise.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకరరావు (హైదరాబాద్) : అధ్యక్షా, With due respect to the Minister. కొందరు అవినీతి అధికారులు చేసే పనుల వల్ల మొత్తం డిపార్టుమెంటుకే చెడపేరు వచ్చేలాగా ఉంది. సైబరాబాద్ లో bars and orchestra లు అనేవి ఎక్కడ పడితే అక్కడ జరుగుతున్నాయి. మంత్రిగారేమో అసలేం జరుగడంలేదు అని చెపుతున్నారు. వారి నోటీస్‌కి రాలేదేమో తెలీదు కానీ నాదగ్గర స్పెసిఫిక్‌గా పేర్లు కూడా ఉన్నాయి. రాత్రి పదకొండు గంటలకు ఖచ్చితంగా బార్లు క్లోజ్ చేయాల్సిన అవసరం ఉంటే అర్ధరాత్రి ఒంటిగంట వరకూ జరుగుతున్నాయి. దాని వల్ల రెవెన్యూ వస్తుందా? లేదా క్రైమ్ ఎక్కువవుతుందా? ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సైబరాబాద్ లో Hot & Chillies, Temptations అని రెండు పేర్లు చెపుతున్నాము. ఆ బార్లలో ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు. It has become a place for anti social elements. అందరూ అక్కడ గాదర్ అయ్యి అర్ధరాత్రి వరకు పాటలు, డాన్సులు జరుగుతున్నాయి. ఇదే కాకుండా హైదరాబాదులో కూడా ఇలాంటి యాక్టివిటీస్ జరుగుతున్నాయి. హైదరాబాదులోని షామీర్‌పేటలో క్లబ్ ఉంది, దానికి ఎనెక్జర్ గా బేగంపేటలో ఒక క్లబ్ పెట్టి జూదం ఆడిస్తున్నారు. లక్షలాది రూపాయలు గాంబ్లింగ్ జరుగుతుంది. ఆ బిల్డింగ్ కి ఎలాంటి సేఫ్టీ మెజర్స్ లేవు. ఇలాంటి యాక్టివిటీస్ చాలా జరుగుతున్నాయి. విచ్చలవిడిగా కోట్ల రూపాయల జూదం ఆడుతున్నారు. మొన్న రీసంట్‌గా మహిళలందరూ ఒక క్లబ్ దగ్గరకు వెళ్ళి దాడి చేయడం జరిగింది. వారి జీవితాలు పాడయిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తు పాడైపోతుంది. అలాగే సైబరాబాద్‌లో ఈ డిస్క్రిషన్‌కు సంబంధించి ఏసిపి గానీ, డీసీపి గానీ వాళ్లకిష్టమొచ్చిన పర్మిషన్ ఇస్తున్నారు. అలాకాకుండా ఏదన్నా ఒక గైడ్‌లైన్స్ ఒక terms and conditions పెట్టి దాని ప్రకారంగా ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఉ.10.10

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ జనరేషన్‌కు హాని కలిగించే అంశాలు రాష్ట్రంలో ప్రస్తుతం చాలా జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్ని పబ్‌లకు అనుమతి ఇచ్చారు? ఆ వివరాలను టేబుల్ మీద పెట్టడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. విశాఖపట్టణంలో ఇటువంటి అంశమే మా దృష్టికి వచ్చింది. ప్రస్తుతం బార్లన్నీ కూడా పబ్స్‌గా మారిపోతున్నాయి. విశాఖపట్టణంలో ఒక పబ్‌కు కూడా అనుమతి లేదు. బార్లన్నీ పబ్స్ క్రింద మారి, అక్కడ తెల్లవార్లు డ్యాన్సులు, ఆర్కెస్ట్రా, త్రాగుడు మొదలైన కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. 14,15 సంవత్సరాల వయస్సున్న అమ్మాయిలు కూడా అక్కడ త్రాగి బయటకు వస్తుంటే, చూచి చాలా బాధ వేసి, ఏమిటిదని అడిగితే వాళ్లంతా అక్కడ జరుగుతున్న విషయాలను చెప్పడం జరిగింది. జిల్లా ప్లానింగ్ బోర్డ్ సమావేశంలో ఇటువంటి విషయాల గురించి మేము గొడవ చేస్తే, అప్పుడు దాని మీద కన్నా లక్ష్మీనారాయణ గారు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని పెట్టి పోలీసు వారికి, ఎక్సైజ్ వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. అప్పుడు నాలుగు రోజులు మాత్రం స్ట్రిక్ట్‌గా సమయ పాలన పాటించారు. తరువాత, ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని లేవనెత్తినందువల్ల పోలీసులకు ఇచ్చే మామూళ్ల రేట్లు పెరిగిపోయాయనీ, అంతకంటే మమ్ములను ఎవరూ ఆపలేరని వాళ్లు అనడం జరిగింది. అలాగే, హుక్కా సెంటర్లు కూడా అక్కడ తయారైనాయి. మామూలుగా ఉండే హోటళ్లలో కూడా హుక్కా సెంటర్ల కోసం క్యాబిన్లను పెడుతున్నారు. ఆ విధంగా క్యాబిన్లు పెట్టేసరికి, కొంతమంది విద్యార్థులు అక్కడకు వచ్చి అమౌంట్‌ను చెల్లించి హుక్కాను పీల్చే పరిస్థితి వచ్చింది. క్రొత్తగా ఇప్పుడు మసాజ్ సెంటర్లు అని వచ్చాయి. ఆడవాళ్లకు మగవాళ్లు మసాజ్ చేయడం, మగవాళ్లకు ఆడవాళ్లు మసాజ్ చేయడమనేది అక్కడ జరుగుతోంది.

దానిని కూడా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇదంతా కూడా పెద్ద మాఫియాలాగా తయారైంది. ఇటువంటి కార్యక్రమాలు విచ్చలవిడిగా జరిగే పరిస్థితి అక్కడ వచ్చింది. రాష్ట్రంలో ఇటువంటివి ఇంకా ఎక్కడున్నాయనే సమాచారం మా దగ్గర లేదు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వాళ్లు తలచుకుంటే ఇటువంటివి నిరోధించడానికి అవకాశం ఉంటుంది. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ 10 శాతం సహకరిస్తే, అరికడతామని పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటున్నది. 10 శాతం పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకరిస్తే ఇటువంటివి అరికడతామని ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు అంటున్నారు. దీనిని ఎవరు అరికట్టాలి? అల్టిమేట్‌గా, పోలీస్ డిపార్ట్‌మెంట్ గట్టిగా చర్యలు తీసుకుంటే తప్ప ఫలితాలను సాధించడానికి అవకాశం ఉండదు. పబ్స్ ఎక్కడ ఉన్నా వాటికి టైమింగ్స్‌ను మెయిన్‌టేయిన్ చేయమనండి. బార్లకు టైమింగ్స్, నియమ, నిబంధనలు, చట్టాలున్నాయి. చట్ట ప్రకారం బార్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ఉంటుంది. బార్లలో అమ్మాయిలను ఉపయోగించడానికి వీలు లేదనే నిబంధన ఉన్నా బార్లలో పని చేస్తున్న ఉద్యోగులే అమ్మాయిలను సరఫరా చేసే పరిస్థితి ఉంది. There is a ban also. ఈ రకంగా నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా, చట్టానికి వ్యతిరేకంగా బార్లు నడుస్తున్నాయి. హైదరాబాద్ నుండి ప్రత్యేకమైన స్క్వాడ్స్‌ను పంపించి దాడులు చేస్తే తప్ప ఇటువంటివి అరికట్టడమనేది సాధ్యం కాదు. దీనిపై స్థానిక పోలీసులు ఏమీ చేయలేరు. స్థానిక పోలీసులకు నెలవారీ మామూళ్లు ఇచ్చి ఎక్కడికక్కడ మేనేజ్ చేసుకుంటారనే విషయం అందరికి తెలిసిందే. మంత్రి గారు సడన్‌గా విజిట్ చేసినా వారిని పట్టుకోలేరు. అందువల్ల, హైదరాబాద్ నుండి ప్రత్యేకమైన స్క్వాడ్స్‌ను వివిధ ప్రాంతాలకు పంపి దాడులు జరపడం ద్వారా పట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి మంత్రి గారు చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, క్లబ్‌లలో పేకాట అడుతున్నారని మనందరికీ తెలుసు. క్లబ్‌లలో పేకాట ఆడుతుంటే వారిని పట్టుకొనే హక్కు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ఉందా? లేదా? తెలియజేయాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత ( మహేశ్వరం ) : అధ్యక్షా, హైదరాబాద్, సైబరాబాద్ ఏరియాకు సంబంధించిన ప్రశ్నను గౌరవ సభ్యులు అడగడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న పబ్‌ల సంఖ్య, బార్ల సంఖ్య ఎంత అని గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారు అడిగారు. ప్రస్తుతం ఆ వివరాలు లేనందున ఈ విషయాన్ని తరువాత తప్పకుండా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఇది మన సొసైటీకి సంబంధించిన అంశం. It is a black mark on the Civil Society.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, బార్లలో, పబ్స్‌లో, రెస్టారెంట్లలో డ్యాన్సింగ్,ఆర్కెస్ట్రా మొదలైనవన్నీ పెడుతున్నారు. దీనికి సంబంధించి పోలీస్ డిపార్ట్‌మెంట్ తరపున ఒక చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. ఒక జీవో కూడా ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ ఇచ్చిన తరువాత తప్పనిసరిగా పోలీస్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ కూడా తీసుకోవాలి. జీవోలో ఉన్న నిబంధనల ప్రకారం అన్ని అంశాలను పరిశీలించిన తరువాత మాత్రమే లైసెన్స్ ఇవ్వడం జరుగుతోంది. ఈ నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తున్న పబ్‌ల,బార్ల, క్లబ్‌ల, రెస్టారెంట్ల లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతోంది. లైసెన్స్‌లను రద్దు చేస్తున్న సమయంలో వాళ్లు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకోవడం, మధ్యంతర ఉత్తర్వులను తెచ్చుకోవడం, మరల కోర్టులలో ఛాలెంజ్ చేయడం వంటివి జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో 201 బార్ అండ్ రెస్టారెంట్లు ఉంటే.. వాటిల్లో 106

బార్ అండ్ రెస్టారెంట్లకు లైసెన్స్ ఇవ్వడం జరిగింది. మరొక 45 బార్ అండ్ రెస్టారెంట్లు పరిశీలనలో ఉన్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిసి దాదాపు 50 బార్ అండ్ రెస్టారెంట్ల లైసెన్స్‌లను రద్దు చేయడం జరిగింది. దానితోపాటు మరో 37 బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించి కోర్టులో నడుస్తున్నాయి. కాని, లైసెన్స్‌లను రద్దు చేస్తున్నప్పుడు కాని, లైసెన్స్ ఇవ్వమని చెప్పినప్పుడు కాని కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు ఉత్తర్వుల మేరకు కొంతమంది ఆ విధంగా రన్ చేస్తున్నారు. తరువాత కూడా మరి కొంతమంది కోర్టుకు వెళితే జంటనగరాలకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ప్రకారం.. ఎట్టి పరిస్థితులలోను ఎలా చేయడానికి వీలు లేదని కోర్టు ఆర్డర్స్ జారీ చేస్తే, హైదరాబాద్ నగరానికి సంబంధించి టోటల్‌గా ఎవరికీ లైసెన్స్‌లు ఇవ్వకుండా బ్యాన్ చేయడం జరిగింది. ఈ నిబంధనలే సైబరాబాద్ ఏరియాలోనూ, రాష్ట్రవ్యాప్తంగానూ వర్తిస్తాయి. సైబరాబాద్ ఏరియాలో ఉన్న దాదాపు 12 మంది బార్ల యజమానులు కోర్టు నుండి మధ్యంతర ఉత్తర్వులను తెచ్చుకోవడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు ప్రభాకర్ రావు తెలియజేసిన హాట్ అండ్ చిల్ బార్ రెస్టారెంట్ కూడా వీటిల్లో ఉంది. తరువాత, నిబంధనలకు వ్యతిరేకంగా వీళ్ల కార్యక్రమాలు ఉన్నాయనే ఉద్దేశ్యంతో, కోర్టుకు వెళ్లి రిక్వెస్ట్ చేస్తే ఆపడానికి కోర్టు ఆర్డర్ ఇచ్చిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : లైసెన్స్‌ను క్యాన్సిల్ చేస్తున్నారా?

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, క్యాన్సిల్ చేయడానికే కోర్టుకు వెళ్లి రిక్వెస్ట్ చేయడం జరిగింది.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, 50 బార్ అండ్ రెస్టారెంట్ల లైసెన్స్‌లను రద్దు చేశామని మంత్రి గారు చెబుతున్నారు. దానిలో మరల ఎన్ని రెస్టోర్ చేశారో చెప్పాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, 45 పరిశీలనలో ఉన్నాయి. 50 అయితే క్యాన్సిల్ చేశాం. ఇంకా 37 కోర్టులలో కేసులు నడుస్తున్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సస్పెండ్ చేశారో, క్యాన్సిల్ చేశారో చెప్పమనండి.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, లైసెన్స్‌లను క్యాన్సిల్ చేశాం. ఇదే కాకుండా, హుక్కా సెంటర్స్ విషయంలో గతంలో ఇదే హౌజ్‌లో చర్చకు వచ్చినప్పుడు చట్టపరంగా ఎలాంటి నిబంధనలు లేకపోయినా దాడులు నిర్వహించమని పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించడం జరిగింది. నిబంధనలకు వ్యతిరేకంగా మత్తు పదార్థాలను వాడుతూ, హుక్కా సెంటర్లను నడుపుతున్న కొంతమందిపై ఇప్పటికే యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఎంతమందిపై చర్య తీసుకున్నామనే వివరాలు ప్రస్తుతానికి నా దగ్గర లేవు. తరువాత, పబ్స్‌లో టైంను పాటించమని చాలా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. వాళ్లు టైంను పాటించేటట్లు అధికారులు నిరంతరంగా పర్యవేక్షిస్తూనే ఉన్నారు.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడ జరుగుతున్నాయో సమాచారాన్ని ఇవ్వమని మంత్రి గారు అడిగితే, గౌరవ సభ్యులు ప్రభాకర్ రావు గారు చెప్పారు. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన తరువాత కూడా, వాళ్లు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంటున్న విషయం ఆ

ఏరియాలో ఉన్న ఆఫీసర్లకు తెలియదా అని అడుగుతున్నాను. సంబంధిత ఆఫీసర్లను ఇప్పటివరకు ఎవరినైనా సస్పెండ్ చేశారా? కొన్ని పాఠశాలల్లో మత్తుమందును ఇంజెక్షన్ల ద్వారా ఇస్తున్నారని ఈరోజు టీవీ-9 లో కూడా చూపించడం జరిగింది. బార్లను రాత్రి 11.00 గంటలకు మూసివేయాలని ఉన్నా అర్ధరాత్రి 12.00 గంటల వరకు నడుస్తున్నా అక్కడున్న పోలీసులు ఏమీ పట్టించుకోవడం లేదు. ఈ విధంగా బార్లు నడుస్తున్నప్పుడు, బార్లలో త్రాగుతున్నప్పుడు, ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వారినెవరినైనా సస్పెండ్ చేశారా? ఎవరిపైనయినా చర్య తీసుకున్నారా? వారే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోమని చెప్పడం వంటివి జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం వాస్తవమేనా?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు నా ప్రశ్నకు హామీ ఇవ్వలేదు. నిరంతరం పోలీసులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు కాని, స్క్వాడ్స్‌ను కాని, టాస్క్‌ఫోర్స్‌ను కాని పంపిస్తారా అని అడిగితే దాని మీద అస్యూరెన్స్ ఇవ్వలేదు.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, I used the word Civil Society. సివిల్ సొసైటీ అన్నప్పుడు మనది కూడా బాధ్యత ఉంటుంది. మన పిల్లలే బార్లకు పోతున్నారు. తల్లిదండ్రులు కూడా కొద్దిగా కంట్రోల్ చేసే పరిస్థితి ఉంటే, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి కూడా సహకారం వస్తుంది. ఆవిధంగా లేనప్పుడు అల్టిమేట్‌గా, సమాజమే పాడైపోతుంది. పాడైపోయేది ఒక్కరే కాదు. ఇది ఒక క్యాన్సర్ మాదిరిగా ఉంటుంది కాబట్టి సివిల్ సొసైటీలో ఉన్న మనందరిపై బాధ్యత ఉంది more so on the Government.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కరెక్ట్ సార్. ఈ ఇష్యూని విశాఖపట్టణంలో జరిగిన జిల్లా ప్లానింగ్ బోర్డు సమావేశం రెయిజ్ చేసినప్పుడు, చాలా మంచి ఇష్యూను టేకప్ చేశారని అప్రిషియేట్ చేస్తూ, ఎస్.ఎం.ఎస్‌లు చాలా మంది దగ్గర నుండి రావడం జరిగింది. మా పిల్లల గురించి మాకు భయమేస్తుందని తెలియ జేశారు. మంత్రి గారు చెప్పినట్లు అక్కడ పోలీసులు ఉంటున్నారు కాని, పోలీసుల ఆధ్వర్యంలోనే ఇవన్నీ నడుస్తున్నాయి. బార్లు ఒక గంట అదనంగా నడుస్తున్నాయని, లేదా మరో రకంగా వాటర్ కలుపుతున్నారనే వాటి గురించి, వాటి లైసెన్స్‌ల రద్దు గురించి మేము అడగడం లేదు. బార్లను పబ్స్ క్రింద వాడుతూ, వాటిని బ్రోతల్ సెంటర్స్‌గా మార్చిన పరిస్థితి ఈరోజు రావడం జరిగింది. ఇవన్నీ కూడా విచ్చలవిడి శృంగార కేంద్రాలుగా తయారైనాయి కాబట్టి వాటిని నిరోధించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

రెండవది, స్థానిక పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకుంటారంటే అది అయ్యే పని కాదు. అక్కడ పనిచేస్తున్న మేనేజర్లపై , గుమస్తాలపై కేసులు పెడుతన్నారు కాని ఓనర్ల మీద కేసులు పెట్టడం లేదు. ఓనర్ల మీద కేసులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒకసారి కేసు పెట్టిన తరువాత మరల రెండవసారి రిపీట్ చేస్తే పీడీ యాక్ట్ క్రింద కేసు పెట్టండి. మామూలు చట్టాల క్రింద కేసులు పెడితే ఎలా? పీడీ యాక్ట్ అనేది ఒకటి ఉన్నది కదా. అప్పుడు ఇటువంటివి ఎందుకు ఆగవో చూద్దాం. ఇప్పుడున్న చట్టాలు వాళ్లకు రక్షణ కల్పించే విధంగా ఉన్నాయి. కాబట్టి వీటిని సవరించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ నుండి టాస్క్‌ఫోర్స్‌ను పంపిస్తేనే అక్కడున్న పోలీసుల మీద నిఘా ఉంటుంది తప్ప అక్కడున్న పోలీసుల మీద ఆధారపడి చేస్తామంటే మాత్రం జరిగే పని కాదు.

ఉ.10.20

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, టాస్క్‌ఫోర్సు వారిని అప్పటికప్పుడు పంపిస్తూ ఇలాంటి రెయిడ్స్ కండక్ట్ చేయడం జరుగుతుంది. చాలా కేసులు బుక్ చేయడం జరిగింది. తమరు చెప్పినట్లు వీరిలో చాలామంది కోర్టుకు వెడుతున్నారు. ఇంకా కొంత కఠినంగా ఉండేందుకు అధికారులు కొంత ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు. గౌరవ సభ్యులు ఇందుకు డిసిపిలు పర్మిషన్లు ఇస్తున్నారని అన్నారు, అది సరికాదు అధ్యక్షా, సిటీ పోలీసు కమీషనర్ పర్మిషన్ ఇస్తున్నారు. ఈవెంట్స్ విషయానికి వస్తే డిసిపిలను పర్యవేక్షించమని చెప్పడం జరిగింది. మసాజ్ సెంటర్ల విషయానికి వస్తే సిటీ పోలీసులు చాలా యాక్టివ్ రోల్ ప్లే చేశారు. అయితే, కోర్టు ఇన్‌వాల్వ్ అయి పోలీసుల చర్యలను తప్పు పట్టడం జరిగింది. అయితే, ఇకపై ఇటువంటివి జరగకుండా అసాంఘిక చర్యలు చేపట్టకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : పోలీసులపైన, ఓనర్స్‌పైన ప్రభుత్వం వైపు నుండి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు) : ఛానెల్స్ పనిచేస్తున్నట్లుగా పోలీసులు పనిచేస్తున్నారా? ఛానెల్స్ పేర్లు బయటపెడుతున్నాయి, పోలీసులు వాటిని మరుగుపరుస్తున్నారు. ఇంతకుముందు దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లు విజయవాడలో జరిగిన సంఘటనలో చిన్న చిన్న వాళ్లపై చర్యలు తీసుకుంటున్నారుగానీ, ఆయా సంఘటనలలో పెద్దపెద్ద కుటుంబాలనుండి వచ్చిన వాళ్ల పిల్లలు ఉంటే వాళ్ల పేరు బయటకు రాకుండా చేస్తున్నారు. అలాగే, ఇంతకుముందు శ్రీ కె. జనార్థనరెడ్డిగారు చెప్పినట్లు పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. ఇలాంటివారిపై తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, ఎక్కడెక్కడ డ్రగ్స్ వంటివి ఉన్నాయో, అక్కడ చర్యలు తీసుకోవడం జరుగుతోంది. స్కూల్స్‌లో కూడా ఇటువంటివి ఉన్నాయనే విషయం నిన్ననే మా దృష్టికి వచ్చింది. దాంతోపాటు మేనేజ్‌మెంట్‌పై కూడా కేసులు రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ నంబర్ కూడా ఉన్నది. అలాగే బార్లకు సంబంధించి రెస్టారెంట్, బార్ల మేనేజ్‌మెంట్ మీద కూడా కేసులు రిజిస్టర్ చేయడం జరిగింది. ఏదేమైనా ఈ విషయంలో కొంత కఠినంగా ఉండడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వారిమీద కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తున్నదని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇంతకుముందు ఛైర్మన్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఏ జూరిస్‌డిక్షన్‌లో అయితే ఇటువంటి సంఘటనలు జరిగాయో అక్కడ ఉన్న లోకల్ పోలీసులమీద తగిన చర్యలు తీసుకుంటే ఇటువంటివి పునరావృతం కావు. అసలు వాళ్లే అందులో ఇన్‌వాల్వ్ అయి ఉంటున్నారు కాబట్టి ఇటువంటివి బయటకు రావడం లేదు. సంబంధిత సిఐ, ఎస్‌ఐలపై చర్యలు తీసుకుంటే ఇటువంటివి కొంత కుదుటపడే అవకాశం ఉంటుంది.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, స్థానికంగా ఉండే పోలీసులు వీరికి సహకరిస్తున్నారనే సమాచారం మాకు వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, సహకరించడమేమిటండీ? అసలు ఇటువంటివి పోలీసులకు తెలియకుండా జరుగుతాయా? The Police are also equally responsible for such illegal activities. పోలీసుల సహకారం లేకపోతే ఇటువంటివి జరుగుతాయా? వారి మీద చర్యలు తీసుకునే ప్రక్రియ ఎక్కడో ఒకచోట మొదలు పెట్టండి.

(శ్రీ కె. జనార్ధన రెడ్డి వైపునుండి అంతరాయం)

ఎక్కడైతే ఇటువంటి సంఘటనలు జరుగుతాయో అక్కడ స్క్వాడ్ వెళ్లి పట్టుకుంటారు. అక్కడ సంబంధిత పోలీసు ఆఫీసరుపై చర్య తీసుకోండి.

MR. CHAIRMAN: You please take action.

శ్రీమతి పి. సబిత : తప్పకుండా అధ్యక్షా, తమ ఆదేశాల మేరకు వారిపై తగు చర్యలు తీసుకుంటాము.

## మాలెగాం సంఘం సిఫారసులు

ప్రశ్న నెం . 5391 (113)

డా. కె. నాగేశ్వర్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఇందిరా క్రాంతిపథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, స్వయం సహాయక బృందాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) భారత రిజర్వ్ బ్యాంకు నియమించిన మాలెగాం సంఘం చేసిన సిఫారుసుల గురించి ప్రభుత్వానికి తెలుసా;

ఆ) అయితే, వాటి గురించి వివరాలు తెలుపండి;

ఇ) రాష్ట్రం చేసిన చట్టాలు, మాలెగాం సంఘం సిఫారుసులకు విరుద్ధంగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఈ ) అయితే, రాష్ట్రం చేపట్టనున్న ప్రతిపాదిత చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఇందిరా క్రాంతిపథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, స్వయం సహాయక బృందాల శాఖ మంత్రిగారు ః (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి )

అ) అవునండీ, సూక్ష్మ రుణ సంస్థల రుణ విధానాన్ని అధ్యయనం చేసి తగిన నిబంధనను సూచించడం కోసం 2010 అక్టోబరులో శ్రీ వై.హెచ్. మాలెగాం అధ్యక్షతన భారత రిజర్వ్ బ్యాంకు కేంద్ర బోర్డు డైరెక్టర్లతో భారత రిజర్వ్ బ్యారకు ఒక ఉపసంఘాన్ని నియమించింది. 2011, జనవరిలో సంఘం తన నివేదికను భారత రిజర్వ్ బ్యాంకుకు సమర్పించింది.

ఆ) సూక్ష్మ రుణ సంస్థల క్రమబద్ధీకరణ కోసం సంఘం పలు సిఫారుసులు చేసింది.

ఇ మరియు ఈ ) మాలెగాం సంఘం నివేదికను భారత రిజర్వ్ బ్యాంకు ఇప్పటివరకు ఆమోదించలేదు. సంఘం చేసిన సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వ స్పందన భారత రిజర్వ్ బ్యాంకుకు తెలియజేయడమైనది. ఈ విషయంలో భారత రిజర్వ్ బ్యాంకు నిర్ణయం తరువాత మాత్రమే రాష్ట్రం తన తదుపరి చర్యను ఉద్దేశించవచ్చు.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, నేను ఈ ప్రశ్నలో కమిటీలో సిఫారసులను సభముందు ఉంచమని అన్నాను. సిఫారసులు అందుబాటులో ఉన్నాయి. నేను సూటిగా అడుగుతున్నాను. ఒక్కొక్క సిఫారసులకు రాష్ట్రప్రభుత్వం ఏ విధంగా స్పందించింది? ఇవాళ రిజర్వ్ బ్యాంక్ ఆమోదించకపోవచ్చు. రేపు ఆమోదించి రాష్ట్రాలపైకి నెట్టవచ్చు. ఇందులో కొన్ని సూచనలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. ఇందులో రూ. 25వేల కన్నా మించి లోన్ ఉండకూడదు అన్నారు. మరి దీన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఇన్‌కం జనరేషన్‌కు మాత్రమే రుణాలు ఇవ్వాలి అన్నారు. రూ. 25వేలతో ఇన్‌కం జనరేషన్ ఎలా సాధ్యమవుతుంది? తరువాత దీనిని పెంచుకోవచ్చు ఇన్‌సూరెన్స్ +సర్వీస్ ఛార్జెస్ అన్నారు మరి ఇది భారీ వడ్డీ కదా! దీనిని బట్టి బ్యాంకు వడ్డీ రేట్లు పెరిగినప్పుడల్లా సూక్ష్మరుణ వడ్డీ రేట్లు పెరుగుతాయి. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా? అసలు దీని నిర్వచనంలోనే పెద్ద లోపం ఉంది. అయితే దీనిని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు మాత్రమే వర్తిస్తుంది అని చెప్పారు. అయితే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలే కాకుండా ఎన్‌జిఓ వంటి అనేక ఇతర సంస్థలు ప్రధానంగా మైక్రో క్రెడిట్ రుణాలు ఇస్తున్నాయి. ఇందులో సెల్ఫ్ రెగ్యులరైజేషన్ అన్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఈ సెల్ఫ్ రెగ్యులరైజేషన్‌ను అంగీకరిస్తుందా? స్టేట్ రెగ్యులరైజేషన్‌ను అంగీకరిస్తుందా? ఈ విధంగా ఒక్కొక్క సిఫారసు ఏమిటి? రాష్ట్రప్రభుత్వ స్పందన ఏమిటి? అని నేను సూటిగా అడుగుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, ఎమ్‌ఎఫ్‌ఐల పైన మాలెగాం కమిటీ సిఫారసులను మేము సభముందుంచడానికి సిద్ధంగా ఉన్నాము. యాక్టు తీసుకురావడానికి, ఇందులో కొన్ని లొసుగులు ఉన్నాయని, రిపోర్టు ఇచ్చిన వెంటనే మన అబ్జెక్షన్స్‌ను, కామెంట్స్‌ను ఆర్‌బిఐకి పంపించడం జరిగింది. వాటన్నింటిని గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. మల్టిపుల్ లెండింగ్ ఆపుచేయవలసిన అవసరం ఉన్నది మరియు క్రెడిట్ బ్యూరోలను ఆపవలసిన అవసరమున్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు కమిటీ రిపోర్టుపైన మన కామెంట్స్ వ్రాసి పంపించడం జరిగింది. దానిని సభ్యులకు పంపించడం జరుగుతుంది. ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ఉ. 10.30

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మన సభ ఆమోదించిన చట్టానికి, మాలెగాం కమిటీ సిఫారసులకు చాలా వ్యత్యాసం ఉంది, సమర్థించిందని మంత్రిగారు సమాధానం చెపుతున్నారు, నేను అడిగేదేమంటే, ఏ సిఫారసులు మన చట్టానికి సారూప్యత ఉందో చెప్పమనండి. ప్రధానంగా నెం.1 సిఫారసులో సారూప్యత ఉందని, నెం.2 సిఫారసులో మన చట్టానికి భిన్నంగా ఉంది. ఈ స్పందనను భవిష్యత్తులో తెలియజేయడం ఎందుకు, సభ ముందు ఉంచడానికి మంత్రిగారికి అభ్యంతరం ఏమిటి? అధ్యక్షా, మీరు చాలాసార్లు మాకు ఆదేశాలు జారీచేశారు, మీరు బయట అడగండి, తరువాత సభకు రండని చెప్పారు. మీ ఆదేశానుసారం నేను సెక్రటేరియట్‌లో ఫైనాన్స్ డిపార్టుమెంటుకు ఫోన్ చేసి అడిగితే, ఏమయ్యా ఫోన్‌లో ఇస్తామా, మీరు సెక్షన్‌కు

రండి, ఇస్తామన్నారు. మేము సెక్షన్ ఆఫీసరు చుట్టూ తిరిగితే ఇస్తారట. అదేదో నా పెళ్ళికి కార్డులాగా. నేను ఆవేదనతో సెక్రటేరియట్‌లో సమాచారం రాకపోతే సభకు వచ్చి అడిగాను. మంత్రిగారు కూడా భవిష్యత్తులో పంపిస్తాను అన్నారు, ఇవేమన్నా రహస్య పత్రాలా అధ్యక్షా. మీరు ఏ సిఫారసులను ఆమోదిస్తున్నారు, వేటిని ఆమోదించడం లేదు అని ఇప్పుడే మంత్రిగారిని సభ ముందు చెప్పమనండి. దీనికి సంబంధించిన ప్రశ్న ముందే అడిగాను కదా. ఏ సిఫారసులు మన చట్టానికి అనుకూలంగా ఉన్నాయి? ఏవి భిన్నంగా ఉన్నాయి? మనకు మైక్రో ఫైనాన్స్ ఒక పెద్ద సమస్య. నేను ఇంతకు ముందే మీకు కొన్ని సూచనలు క్లియర్‌గా చెప్పాను. మాలెగాం కమిటీ నివేదికలో ఉన్న ప్రధానమైన, ప్రమాదకరమైన సూచనలు కొన్ని సభలో చెప్పాను. మొత్తం నివేదికలో మనకు ఎంత ప్రమాదకరమైనవి ఉన్నాయో, మీరు కనుక సమయం ఇచ్చినట్లయితే, మొత్తం 15 నిముషాలలో అంతా చెపుతాను. దానిపైన ప్రభుత్వ వైఖరి ఏ విధంగా ఉందో చెప్పమనండి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించి మొత్తం కామెంట్స్ అన్నీ క్లియర్‌గా వ్రాసి పంపించడం జరిగింది. ఇప్పుడే మీ ద్వారా గౌరవ సభ్యులకు కూడా పంపించడం జరుగుతుంది. ఇక సీలింగ్‌కు సంబంధించి ఏదైతే రూ.25,000లకు పెట్టడం జరిగిందో, దానికి కూడా మనం అబ్జక్షన్స్ చేయడం జరిగింది. అంతేగాకుండా, మాలెగాం కమిటీకి సంబంధించి 15, 20 రికమెండేషన్స్ వరకు మనం కామెంట్స్ చేయడం జరిగింది. ఈ చట్టంలో ప్రధానంగా కొన్ని అంశాల గురించి కూడా చెప్పడం జరిగింది, మనం ఈ చట్టాన్ని ఎందుకు తీసుకువచ్చామో ఒకసారి అర్థం చేసుకోవాలి. కోటిమంది మహిళల ప్రయోజనాలను కాపాడడానికి, ముఖ్యంగా సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపులకు సంబంధించి, ప్రభుత్వం ఎంతో కష్టపడి బిలో పావర్టీ లైన్‌లో ఉన్న మహిళలందరినీ కూడా రోజుకు ఒక్క రూపాయి చొప్పున జమ చేసుకుని...

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రిగారు దాటవేస్తున్నారు...

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : నేను ఏమీ దాటవేయడం లేదు అధ్యక్షా.

డా. కె. నాగేశ్వర్ : నేను చట్టం గురించి అడగలేదు, చట్టం గురించి సుదీర్ఘంగా సభలో చర్చ జరిపాము, చట్టాన్ని ఆమోదించాము. నేను అడిగేదేమిటంటే, మాలెగాం కమిటీ స్పెసిఫిక్ రికమెండేషన్లపైన రాష్ట్ర ప్రభుత్వ స్పందన ఏమిటి? ఇది మన ముందుకు రాబోతోంది, మీరు ఎం.డి.ఎఫ్.సి.కి మాత్రమే వర్తిస్తుంది అన్నారు, ఇది రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తుందా? ఇతర సొసైటీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు మొదలైనవి ఇన్‌వాల్వ్ అయి ఉన్న ఇతర సంస్థలను అంగీకరించదా? మీరు గ్రూపు పేమెంట్‌లు అనుమతిస్తామని చెప్పారు. గ్రూప్ పే మెంట్ అంటే అర్థం ఒక వ్యక్తి చెల్లించవలసింది గ్రూప్ మొత్తం చెల్లించాలి. అప్పుడు వ్యక్తికి హెరాస్‌మెంట్ పెరిగి ఆత్మహత్యలు పెరుగుతాయి. ఈ గ్రూప్ పేమెంట్‌ను మీరు అంగీకరిస్తారా అని అడిగాను. అంతేగాకుండా, 10-12 శాతం ఉంచుకోవచ్చని మాలెగాం కమిటీ అన్నది, దీనిని మీరు అంగీకరిస్తారా అని అడుగుతున్నాను. నేను స్పెసిఫిక్‌గా అడుగుతుంటే, మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు.

(అంతరాయం)

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, ఇందులో చాలా రికమెండేషన్లు ఉన్నాయి. మీ ద్వారా ఈ రిపోర్టును ఇప్పుడే ఇవ్వడానికి కూడా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఎందుకంటే, ఇందులో చాలా

అంశాలపైన ప్రభుత్వం అబ్జక్షన్ చేయడం జరిగింది. మరి ఈ అబ్జక్షన్ ప్రకారం ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయాలను మళ్ళా చట్ట సభలలో మాట్లాడి, చర్చించుకుని, తిరిగి వాటిపైన యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉందని మాత్రమే చెప్పడం జరిగింది. మీరు కనుక ఆదేశించినట్లయితే, గౌరవ సభ్యులకు ఇప్పుడే ఆ నివేదికను కూడా పంపించడం జరుగుతుంది. నేను అనేదేమిటంటే, మాలెగాం కమిటీ ఇచ్చిన నివేదికను బేస్ చేసుకున్నట్లయితే, రాష్ట్రంలో ఈ చట్టం యొక్క ఆవశ్యకత ఉండకపోవచ్చుని, వారు రికమెండ్ చేయడం కూడా జరిగింది, దాని గురించి కూడా చెప్పడం జరుగుతుంది. అంతేగాకుండా, ఈ రోజు రాష్ట్ర మహిళల ప్రయోజనాలు కాపాడడానికి ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దానిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి, అన్ని విధాలుగా ఈ రాష్ట్ర మహిళల ప్రయోజనాలను కాపాడడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : Mr. Veera Bhadra Rao, the report is not before the House. Already the Minister has promised to place the same before the House. I will postpone this Question.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఏదైనా మేము అడిగిన తరువాత సర్క్యులేట్ చేస్తారా, లేకపోతే ప్రశ్న వచ్చాక సర్క్యులేట్ చేస్తారా? అది కూడా మేము అడగాలా?

(INTERRUPTIONS)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మీరు అరగంట చర్చకు అనుమతించండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్) : అధ్యక్షా, పై ప్రశ్నకు సంబంధించి మాలెగాం కమిటీ సిఫారసులు ఆర్‌బిఐకి అందచేసింది. ఆర్‌బిఐ మనకు ఎటువంటి సూచనలు, ఇన్‌స్ట్రక్షన్స్, అడ్వైజస్‌గానీ ఏమీ చేయలేదు. అందుచేత ఆ కమిటీ యొక్క సిఫారసులను ఇక్కడ ఆమోదించడం, పూర్తి చేయడం గానీ జరగలేదు. ఇదీ జరిగిన విషయం. అవసరమైతే ఆ నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం ఆమోదించాలా లేదా అనే విషయం ఏదైనా సభ ముందు పెడతారు, సభ్యులతో చర్చిస్తారు.

డా. కె. నాగేశ్వర్ : నివేదిక వచ్చిన తరువాత ఏమిటి అధ్యక్షా, నివేదిక వచ్చింది. వెబ్‌సైట్‌లో ఉంది, ఒకసారి చూడండి.

శ్రీ కె. జానారెడ్డి : సార్, మాలెగాం కమిటీ సిఫారసులు ఆర్‌బిఐకి చేసింది, ఈ ప్రభుత్వానికి కాదు. In turn RBI ఏ విధంగా చేయవలసిన అవసరం ఉందో రాష్ట్రప్రభుత్వానికి ఆదేశించాలి. లేకపోతే సూచనలు, అడ్వైజ్ ఇవ్వాలి అనే విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అయినా కూడా ఆ రిపోర్టును హౌస్ ముందు పెట్టడానికి మంత్రిగారు ఒప్పుకున్నారు.

డా. కె. నాగేశ్వర్ : ఆ రిపోర్టు హౌస్ ముందు పెట్టవలసిన అవసరం లేదు. వెబ్‌సైట్‌లో ఉంది. ఇద్దరు మంత్రులు భిన్నంగా సమాధానం చెపుతున్నారు. ఒక మంత్రిగారేమో ఆర్‌బిఐకి మా స్పందన తెలియజేశాము

అంటారు, మరొక మంత్రిగారు అసలు ఆర్‌బిఐ మమ్మల్ని అడగలేదంటున్నారు. మరి అడగకముందే మాకు స్పందన ఎందుకు తెలియచేశారు ? నాకు చెప్పండి. ఒక మంత్రిగారు మాలెగాం కమిటీ నివేదిక రాలేదు, ఆ నివేదిక వచ్చిన తరువాత అంటున్నారు, కానీ ఆ నివేదిక వచ్చింది, దానిని వెబ్‌సైట్‌లో కూడా పెట్టారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందన కూడా తెలియజేసింది. మేము సెక్రటేరియట్‌లో అడిగితే, రాష్ట్ర ప్రభుత్వ స్పందన చెప్పరు, సభలో అడిగితే స్పందించరు, మమ్మల్ని ఏం చేయమంటారు, మా హక్కులకు భంగం కలిగిస్తుంటే మీరు చూస్తూ ఊరుకుంటారా? దీని తరువాత మాకు half-an-hour discussion కు, క్వశ్చన్ అవర్ తరువాత అనుమతించండి. అధ్యక్షా, మంత్రులు ఇద్దరు భిన్నంగా సమాధానాలు చెపుతుంటే ఏం చేయాలి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : నేను చెప్పలేదు కదా ...

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ బి. వెంకటేశ్వర్లు 'పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నార' ని,
'సభను ప్రక్కదారి పట్టిస్తున్నార'ని అనసాగారు.)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, రికార్డులు తీయమనండి, మంత్రిగారు నివేదిక వచ్చిన తరువాత అన్నారా, లేదా, మేము ఏదీ చదవకుండా సభకు రాము.

శ్రీ దాడి వీరభద్రరావు : మాలెగాం కమిటీ రిపోర్టులో ఒక భయంకర అంశం ఏమిటంటే, మన రాష్ట్ర ప్రభుత్వం పాస్ చేసిన యాక్టును రద్దు చేయమని వాళ్లు రికమెండ్ చేశారు. వాళ్లు డైరెక్టుగా మనని రెకమెండ్ చేయరు, వాళ్ల అబ్జర్వేషన్లలో వ్రాయడం జరిగింది. అది ఆర్‌బిఐ యాక్సెప్ట్ చేయాలి. ఏది ఏమైనప్పటికీ కూడా ఆర్‌బిఐ కంట్రోల్ చేయదు, కేంద్ర ప్రభుత్వం కంట్రోలు చేయదు? ఆ రెండూ కంట్రోల్ చేయలేనటువంటి పరిస్థితులలో ఇక్కడ మహిళల ఆత్మహత్యలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక యాక్ట్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాక్టును వాళ్లు తొలగించమని, వాళ్లు రెకమెండ్ చేయడం అనేది మనం యాక్సెప్ట్ చేయడానికి వీలు లేదు. మేము ప్రభుత్వానికి చేసే సూచన ఏమిటంటే ఆ యాక్టును కొనసాగించాలని, ఇంకా దానిని స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. మరొక పాయింట్ ఏమిటంటే, యాక్టులో లేని విషయం ఏమిటంటే ఇంట్రెస్ట్ గురించి వ్రాయలేదు. ఇంట్రెస్ట్ మీద మనకు కంట్రోలు లేదు, రిజర్వ్‌బ్యాంకుకు కంట్రోల్ ఉంది, అందువలన మేము ఇంట్రెస్టును పొందుపరచలేదని, దానికి సీలింగ్ పెట్టలేకపోయామని ఆనాడు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ, మనకు ఉపయోగపడే రిపోర్టు ఏమివచ్చిందంటే, the Reserve Bank does not manage the interest rates charged by the different entities in the financial system. అంటూ, రిజర్వ్ బ్యాంకు గవర్నరు గారు ఇచ్చిన ఒక లెటర్‌ను రిఫర్ చేశారు. It also refers to the letter dated 19th July, 2010 of the Governor, RBI which has confirmed certain mal-practices in MFIs functioning for which the Banks have been asked to take corrective action which has also stated that the State Government is the best agency for regulation of interest rates. ఇందులో చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంది, వాళ్ళే కరెక్టని, ఈ రికమెండేషన్‌ను కన్సిడర్ చేసుకుని, మన యాక్టులో కూడా ఒక అమెండ్‌మెంట్‌ను ఇన్‌కార్పొరేట్ చేస్తే బాగుంటుందని, సీలింగ్ ఆన్ ఇంట్రెస్ట్ రేట్సును సార్, దానిని కూడా ఇన్‌కార్పొరేట్ చేయవలసిందిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాము.

MR. CHAIRMAN: I will take-up this matter under Half-an-hour discussion. Question No. 5076 (114) Postponed at the request of the Member.

## పంచాయతీ ఉద్యోగుల డిమాండ్ల ఆమోదం

ఉ.10.40

LCQ No. 115 (5191)

SRI CHERUPALLY SEETHA RAMULU,

Will the Minister for Panchayat Raj be pleased to state:

a) Whether it is a fact that Government has agreed for the demands of the employees/ workers of Panchayat Raj following their strike from 14th August to September 9th 2010 and if so, the details thereon; and

b) If so, the action taken by the Government in this regard?

MINISTER FOR PANCHAYAT RAJ & RURAL WATER SUPPLY
(SRI K. JANA REDDY)

a) No Sir. However, the Commissioner Panchayat Raj & Rural Employment has discussed on 09.09.2010 with the A.P. Gram Panchayat Employees & Workers Union on 10 demands and reached an Agreement to implement certain demands.

The details of the Agreement with A.P. Gram Panchayat Employees & Workers Union by the Commissioner Panchayat Raj & Rural Employment and the action taken report is placed on the table of the House.

Government have received proposals on certain demands. Since these issues are related to income and expenditure of Gram Panchayats, the Government is examining these demands keeping in view the financial position of Gram Panchayats.

b) The main Demand of payment of arrears of wages has been fulfilled. Accordingly, orders were issued in G.O. Rt. No. 1609, PR & RD (Estt.IV) Dept., dated 02.10.2010. The Dist. Panchayat Officers have also been instructed to arrange payment of wages to employees on 1st of every month.

Some of the Demands have already been fulfilled. The other Demands are under examination of the Government. The action taken report is placed on the table of the House.

ACTION TAKEN REPORT ON THE AGREEMENT REACHED ON 09.09.2010 BETWEEN CPR & RE AND A.P. GRAM PANCHAYAT EMPLOYEES & WORKERS UNION (CITU) ON CERTAIN DEMANDS

| Sl No | Demand | Agreement reached with A.P. Gram Panchayat Employees & Workers Union | Present status |
|---|---|---|---|
| 1 | Payment of arrears | After discussion with Secy., Finance Dept., agreed to issue BRO. | The Government accorded administrative sanction vide G.O. Rt. No. 1609, PR & RD Dept., dated 02.10.2010, for an amount of Rs.916.35 lakhs for settlement of arrears of wages to the G.P., and wages for third and fourth quarters of 2010-11. Hence, the demand has been fulfilled. |
| 2 | In accordance with G.O. Rt. No. 4271, Finance, dated 01.11.2008, Class III & IV employees who have been outsourced shall be paid minimum basic in the pay scales attached to their post | Minimum wages will be allowed to all Gram Panchayat workers in accordance with G.O. Ms. No. 179, dated 03.07.2008. Any orders on enhancement of salaries shall be implemented.<br><br>Payment of wages for outsourcing/ contract employees will be made in accordance with G.O. Rt. No. 4271, Finance, dated 01.11.2008.<br><br>If any G.P. is paying more than the above rates to their employees, the existing pays will be continued without any change. | The issue is under examination of the Government. |
| 3 | Provide PF and ESI facilities | Directions to be given to all the GPs to pay the PF/ ESI. | The issue is under examination of the Government. |
| 4 | Pay the salaries on the 1st of every month | Directions to be issued to pay the salaries on the 1st of every month and to open ESCROW Accounts. | Necessary instructions have already been given by the Commissioner of Panchayat Raj & Rural Employment to all Dist. Panchayat Officers to ensure that the salaries/ wages of Gram Panchayat Workers are paid on 1st of every month without fail. |
| 5 | Appoint the persons who have completed five years service, as Panchayat Secretaries. | The cases of eligible Panchayat Secretaries will be considered for regularization of services. | The cases of eligible Panchayat Staff under G.O. Ms. No. 212, Finance, dated 22.04.1994 have already been considered and regularized their services. If any left over |

| | | | |
|---|---|---|---|
| | | | cases are there, their cases will be examined based on the proposals of the Dist. Panchayat Officers. |
| 6 | Pay salaries under 010 head every month to the GP staff. | Directed to review the issue by the Committee headed by the Jt. Collector, wherever not implemented. | At present, the salaries of Provencialized employees are being paid through treasuries under 010 head of account. But the A.P. Gram Panchayat Emp & Workers Union said that, there are some left over cases. The Dist. Level Committee may once again examine the left over cases, if any and report to the CPR & RE. |
| 7 | To Cancel the Tender system | This is the policy decision of the Government.<br><br>Implementation of the G.O. Rt. No. 4271, Finance, dated 01.01.2008 will be considered. | This is overall policy of the Govt on appointing the persons on outsourcing basis. It may not be possible to adopt separate policy for the Gram Panchayats.<br><br>The implementation of the said G.O. for Gram Panchayats is under examination in consultation with the Finance Department. |
| 8 | Janasree Bhima Yojana | Proposed to include the premium on the Janasree Bhima Yojana in the agreement with the contractual service provider. In such case, the GPs will have to pay from their own funds for Rs.5000/- as funeral charges to the bereaved families of full time contingent workers. | The issue is under examination of Government. |
| 9 | To issue ID cards | Directions to be issued to the DPOs to issue ID cards to the GP staff. | For regular Govt employees, the Dist. Panchayat Officers will issue the ID cards. |
| 10 | Provide Uniforms, Soaps, Oil and Shoes. | Directions to be issued to the DPOs to provide Uniforms, Soaps, Oil and Shoes to Sanitary workers of the GPs from the GP funds. | The facility is extended to the Class-IV employees who are Provincialaized staff as per G.O. Ms. No. 1067, dt 14.10.1965 and subsequent Govt. Orders. The issue will be examined based on the practice in other Departments for similar workers. |

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, 9-9-10 నాడు కుదుర్చుకున్న ఒప్పందం ఇది. మంత్రిగారి సమాధానంలో కొన్ని డిమాండ్లను అంగీకరించాము, కొన్ని పరిశీలనలో వున్నాయని అన్నారు. ఒప్పందానికి సంబంధించి సభకు నివేదిక కూడా ఇచ్చారు. మొత్తం 10 డిమాండ్లకు అంగీకారం కుదిరితే, కేవలం ఒక్కదానికే ఆదేశాలు ఇచ్చామని, మిగిలినవి పరిశీలనలో వున్నాయని చెప్పారు. ఒప్పందాలను చేసుకుని, వాటిని అమలు చేయకపోతే దానిని ఏమంటారు ? ఎప్పుడూ పరిశీలనే, ' రేపు ' అని బోర్డు మీద వ్రాసినట్లు. ప్రభుత్వం ఎప్పుడు పరిశీలిస్తుంది, ఎప్పుడు పరిష్కరిస్తుంది ? మంత్రి గారు స్పెసిఫిక్‌గా పాయింట్‌వైజ్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అసలు అగ్రిమెంటు అంటే అర్థమేమిటి ? సమస్యలు పరిష్కారమవుతాయని చేసుకుంటారు. అనేక ఉద్యమాలు చేసి, వారు ఒప్పందం కుదుర్చుకుంటే, ఆ ఒప్పందం కాగితాల మీదనే వుంది తప్ప, అమలు జరగడం లేదు. సమాధానం కూడా ' పరిశీలిస్తాము, పరిశీలించడమైంది ' అంటారు. ఇదెక్కడి సమాధానం ? కనీసం నెల నెలా జీతాలు రావడానికి కూడా పోరాటాలు చేయాలా ? మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ ( కృష్ణా ) : అధ్యక్షా, ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలో ఆరవ అంశానికి సంబంధించి గ్రామ పంచాయతీల సిబ్బందికి ప్రతి నెలా 010 పద్దు క్రింద జీతాలు చెల్లించేందుకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ గారి అధ్యక్షతన ఒక కమిటీని వేసామని అన్నారు. ఆ కమిటీ పరిశీలిస్తుందని అన్నారు. ఒప్పందం కుదిరి ఇది ఆరవ నెల. ఇప్పటి వరకూ ఆ కమిటీ ఏ జిల్లాలోనూ కూడా పని చేయడం లేదు. ఉద్యోగస్తులందరూ వారి వారి వివరాలు ఇచ్చి వున్నారు. అయినా, ఆ కమిటీలు సమావేశం కావడం కానీ సమావేశమై తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వానికి పంపించడం కాని జరగలేదు.

ఒకటవ తేదీన జీతభత్యాలు చెల్లించడానికి ఆదేశాలు జారీ చేసామని చెప్పారు. ఈ రాష్ట్రంలో వున్న 21,943 పంచాయతీలలో ఏ ఒక్క పంచాయతీలో కూడా ఒకటవ తేదీన ఏ ఒక్క ఉద్యోగి జీతం తీసుకోవడం లేదు. ఇది వాస్తవం . ఇటువంటి పరిస్థితులలో గౌరవనీయులైన మంత్రి గారు ఇచ్చిన సమాధానం ఒకసారి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, అంశాల వారీగా కుదుర్చుకున్న ఒప్పందాలోని విషయాలను గురించి చెప్పాలని ఒకటి, ప్రతి నెలా ఒకటవ తేదీన జీతాలు రావడం లేదనే విషయం ఒకటి ముందు స్పష్టం చేయాలి. గౌరవ సభ్యులు ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే, ఒకటవ తేదీనాడు జీతాలు చెల్లించబడే ఉద్యోగులు ఎవరంటే రెగ్యులరైజ్ అయిన ఉద్యోగులు మాత్రమే. కాని మొత్తం గ్రామ పంచాయతీలో వుండే 9500 వర్కర్లకు సంబంధించి, పంచాయతీ ట్రెజరీకి పోతుంది. వారికి అక్కడ సర్పంచ్ డ్రా చేసి ఇవ్వాలి. అక్కడ సెక్రటరీ కాని, సర్పంచ్ కాని ఆలస్యం చేస్తే, అది అక్కడకు సంబంధించిన విషయం మాత్రమే. అయినా దాని మీద కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాము.

ఎరియర్స్ గురించి అడిగారు. అది మొదటి విషయం . చెల్లించవలసిన ఎరియర్స్ విషయంలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి, మొత్తం ఎరియర్స్ చెల్లించి వున్నాము. ఆ డిమాండ్ మీట్ అయింది. అంతకు ముందు వారికి ఏదయితే జిఒ ఇచ్చారో, ఆ జిఒ ప్రకారం టైమ్ స్కేల్ రావడం లేదని వారి ఉద్దేశ్యం .

అంటే గతంలో వున్న జిఒ ప్రకారం కాజువల్ లేబర్‌కు రూ.80, ఫుల్ టైమ్‌కు రూ.2080, పార్ట్ టైమ్‌కు రూ.1298 చొప్పున వున్నది అంతకు ముందు వున్న ప్రకారం జీతం వస్తూ, ఇప్పుడు రాని విషయాన్ని వారు విజ్ఞప్తి చేసారు. ఆ విషయాన్ని ఫైనాన్స్ వారితో మాట్లాడి, ఆ ప్రకారం పెంచిన విధంగా ఎరియర్స్ ఇవ్వడానికి ఏర్పాటు చేసాము, వారికి ఎరియర్స్ వచ్చాయి, అందులో సందేహం లేదు.

ఇక రెండో విషయం ప్రధానమైన విషయం . జిఒ 4271 ప్రకారం క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులలో సైతం కాంట్రాక్ట్ ఆర్ అవుట్‌సోర్సింగ్ చేసిన సందర్భాలలో కనీసం బేసిక్ వేతనంగా ఇవ్వాలి. వీరిని అవుట్‌సోర్సింగ్ చేసినట్లయితే ఇవ్వాలి. కాని వీరిని అవుట్‌సోర్సింగ్ చేసిన విషయం లేదు. అందుకని ఈ విషయం మీద కమీషనర్‌తో మాట్లాడినపుడు, కమీషనర్ ఆ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించారు. అవుట్‌సోర్సింగ్ ఏ విధంగా వర్తిస్తుంది అనే విషయం గురించి చెప్పారు. అవుట్‌సోర్సింగ్ కు సంబంధించిన జిఒ 2006 లోనో ఎప్పుడో వచ్చింది. వీరు 1993కు ముందరే వున్నటువంటి వారు.

ఈ విషయాన్ని ఏ విధంగా పరిగణించాలి అనేది ప్రభుత్వం అధ్యయనం చేస్తూ, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారితో కన్సల్ట్ చేస్తున్నాము. అందుకే ఇది పరిశీలన అన్నాము. ఇది అమలు జరుగుతుందా లేదా అనే అంశం మరొక ప్రశ్న ద్వారా కాని, లేక నా ప్రకటన ద్వారా కాని గౌరవ సభ్యులకు తెలియజేస్తాము.

ఇక మూడవ విషయం, వారికి పి.ఎఫ్, ఇఎస్ఐ సదుపాయాలను గ్రామ పంచాయతీ చెల్లించాలనే విషయం . వారు జిఒ 4271 క్రింద వస్తే కాని ఇది ఇవ్వడానికి వీలు లేదు. దాని క్రిందకు రానపుడు ఇవ్వడం కుదరదు. ఇది కూడా అధ్యయనం చేయడం జరుగుతుంది. కమీషనర్ గారితో మీటింగ్ జరిగినపుడు వ్రాసుకున్న ఒప్పందం ఇది. ఇవన్నీ ప్రభుత్వానికి నివేదించారు. నేను వచ్చాక నాకు నివేదించారు. నేను అధ్యయనం చేసి, ఫైనాన్స్ వారిని కన్సల్ట్ చేస్తూ సాధ్యాసాధ్యాలను అర్థం చేసుకుంటున్నాను.

ప్రతి నెలా ఒకటవ తేదీన రెగ్యులరైజ్ అయిన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాము. ఎవరైనా ఒకరిద్దరికి రాకుంటే మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారికి కూడా ఒకటవ తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఇది కూడా అమలు జరగడం లేదు.

శ్రీ కె. జానారెడ్డి ః నూటికి నూరు శాతం అది అమలు చేయిస్తాము. ప్రతి నెలా ఒకటవ తేదీన రెగ్యులరైజ్ అయిన ఉద్యోగులకు జీతాలు చెల్లించడం జరుగుతుంది. ఇక మిగిలిన వర్కర్లకు సంబంధించి గ్రామ పంచాయతీలకు పంపిస్తాము.

శ్రీ వైవిబి రాజేంద్రప్రసాద్ ః ప్రభుత్వ ఉద్యోగులకు 1, 2 తేదీలలో జీతాలు వస్తాయి కాని మిగతా వర్కర్లకు అట్లా కాదు కదా. అందుచేత వారి విషయం పరిశీలించండి.

ఉ. 10.50

శ్రీ కె.జానారెడ్డి : మధ్యలో వచ్చిన అంశం ఏమిటంటే అందరూ వర్కర్స్ అనుకుంటున్నారు. ఇక్కడ ప్రావిన్షియలైజ్డ్ అనే విషయం ఉంది. దానికి హెడ్ లేదు. మొత్తం అమౌంట్ పంచాయతీకే పోతుంది. పంచాయతీకి నిధులు టైమ్‌లీ రిలీజ్ అయ్యేలా ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : డైలీ వేజెస్‌లో పనిచేసే వాళ్లకు.....

శ్రీ కె.జానారెడ్డి : డైలీ వేజెస్ వాళ్లకు గానీ, వర్కర్స్‌కు గానీ నిధులు పంచాయతీ బోర్డుకు రిలీజ్ చేస్తాం. పంచాయతీ బోర్డు నుంచి సమయానికి వెళ్లేలా ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ఈ మధ్య కాలంలో గత ఒకటి, రెండు నెలల నుంచి ప్రభుత్వం ఫ్రీజ్ చేసింది. వివిధ కారణాల చేత ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు ఫ్రీజ్ అయింది. రెండు నెలల నుంచి జీతాలు రాకపోతే 15 రోజుల క్రితం నేను స్వయంగా మాట్లాడి వాళ్లకు జీతాలు ఆపడానికి వీల్లేదని మొత్తం విడుదల చేయించాను. ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు అందేలా చూస్తాం. అందులో ఎటువంటి సందేహం లేదు. 5 సంవత్సరాలు పూర్తి చేసిన వివిధ కేడర్ల వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని ఒక డిమాండ్ ఉంది. ఇది జీఓ నెం.112, 212 ల ఆధారంగా ఎవరైనా మిగిలి పోయి ఉంటే వాళ్లలో అర్హులైన వారిని తప్పకుండా రెగ్యులరైజ్ చేస్తాం. ఆ జీఓ కాపీలన్నీ మీ దగ్గర ఉంటే సరే. లేకపోతే 1993 నవంబరు లేదా డిశంబరు 25 నాటికి ఎవరైతే ఫుల్ టైము వాళ్లు 5 సంవత్సరాలు, పార్ట్ టైము వాళ్లు 10 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి ఉన్నారో వాళ్లను రెగ్యులరైజ్ చేయడానికి ఒక జీఓ వచ్చింది. ఆ జీఓ ప్రకారం ఇప్పటి వరకూ ఎవరన్నా మిగిలి పోతే, ఇంకా వాళ్లకు ఉద్యోగాలు రాకపోతే వాళ్లను తప్పకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తాం. ఆ విధంగా ఆదేశాలు కూడా ఇచ్చారు. డిపార్ట్‌మెంటులో ఆ సమాచారాన్ని అందచేస్తున్నారు. సుమారు నాలుగైదు వందల మంది ఉన్నట్లుగా సమాచారం ఉంది. వాళ్లకు న్యాయం చేస్తాం. 010 పద్దు క్రింద ట్రెజరీ ద్వారా నెల, నెలా ప్రావిన్షియల్ ఎంప్లాయిస్‌కి జీతాలు చెల్లిస్తున్నాం ఇది ఆరవ అంశం. తరువాత టెండర్ విధానాన్ని రద్దు చేయమన్నారు.

శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ : 010 పద్దు క్రింద వేతనాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ వేస్తామన్నారు.

శ్రీ కె.జానారెడ్డి : 010 పద్దు క్రింద అర్హత కలిగి ఉండి జీతాలు అందని వాళ్లకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డిపిఓతో సమావేశమై వెంటనే జీతాలు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సభ్యులు చెబుతున్నారు కాబట్టి ఎవరికైనా జీతాలు రాకపోతే ఒక రిప్రజెంటేషన్ ఇస్తే వెంటనే కలెక్టర్లతో సంప్రదించి వాళ్ల పేర్లు ఎందుకు ఇన్‌క్లూడ్ కాలేదో చూస్తాం. టెండర్ విధానాన్ని రద్దు చేయమన్నారు. టెండర్ విధానంలో ఔట్ సోర్సింగ్‌లో తీసుకోవడమనేది ప్రభుత్వ విధానం. ఇది అన్ని డిపార్ట్‌మెంట్లకు కలిపి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు ఇచ్చిన ఉత్తరువు. ఇది ఏ ఒక్క డిపార్ట్‌మెంటుకో వర్తించేది కాదు. ఈ విషయాన్ని సభ్యులందరూ అర్థం చేసుకోవాలి.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు(ఖమ్మం ) : అధ్యక్షా, మాకు అర్ధమైన విషయం ఏమిటంటే ఇక పంచాయతీరాజ్‌కు సంబంధించిన ప్రశ్నలే అడగవద్దని.

(సభలో నవ్వులు)

శ్రీ కె.జానారెడ్డి : అవును నిజమే అధ్యక్షా. అడగకుండానే గమనంలోకి వచ్చిన ప్రతీదీ జాగ్రత్తగా ఆలోచించి కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాం. అందుకు అభినందించాలి తప్ప ఇంక ప్రశ్నలెందుకు అడగటం?

డా.కె.నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారు హోంమంత్రిగా ఉన్నప్పుడు నక్సలైట్లతో చర్చల సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీలో నేను మెంబర్ని. మంత్రి గారు మూడు, నాలుగు గంటలు మాట్లాడేవారు. నేను మంత్రి గారితో అన్నాను, సార్ నక్సలైట్లతో చర్చలెందుకు? వారిని పిలిచి నాలుగు గంటలు మీరు మాట్లాడితే వాళ్ల ఆయుధాలు వదిలేసి జన జీవన స్రవంతిలో కలుస్తారని చెప్పాను. అది నిజం సార్. మంత్రి గారి గొప్పతనం అది.

(తిరిగి సభలో నవ్వులు)

శ్రీ కె.జానారెడ్డి : నాగేశ్వర్ గారు నన్ను ప్రోత్సహిస్తున్నారు, చాలా సంతోషం. అటువంటి అవకాశం వస్తే ఆ పని కూడా చేయాలని కోరుకుంటున్నాను. (తిరిగి సభలో నవ్వులు) ఇందాక నేను చెప్పింది కూడా సభ్యులకు సమాచారాన్ని అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సెక్రటరీ గారి నుంచి తీసుకోమని చెప్పాను. కానీ వారు చెప్పిన దానికి, నేను చెప్పిన దానికి బేధమున్న మాట వాస్తవం. వచ్చిన సిఫారసులను ప్రభుత్వానికి పంపారట కానీ......

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు ఆన్సర్ వచ్చిందంటున్నారు.

శ్రీ కె.జానారెడ్డి : జనశ్రీ భీమా యోజన గురించి సభ్యులు అడిగారు. అసలు ఆ జీ.ఓ.ఆర్.టి. నెం. 4271 క్రిందకు రాకుండా భీమా యోజన ఎట్లా వర్తింప చేస్తాం? గుర్తింపు కార్డుల గురించి అడిగారు. ప్రావిన్షియల్ వాళ్లందరికీ గుర్తింపు కార్డులిస్తాం. కానీ వీళ్లకు ఇవ్వాలా లేదా అనే విషయం అధ్యయనం చేస్తున్నాం. పారిశుధ్యం విషయం కూడా ఎవరైతే ప్రావిన్షియల్ వాళ్లున్నారో వాళ్లందరికీ మరియు ప్రావిన్షియల్ వాళ్లు కాకపోయినా కూడా పంచాయతీ బోర్డులో ఉన్న డబ్బును బట్టి వాళ్లకు కూడా ఇది ఏర్పాటు చేయడానికి ఆదేశాలిస్తున్నాం. ఇది అంశాల వారీగా మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, ఇది చాలా గందరగోళంగా ఉంది. మంత్రి గారు కూడా గతంలో కమీషనర్ గారు చేసిన ఒప్పందం అంటున్నారు కాబట్టి ఇంకొకసారి ఆ యూనియన్ వాళ్లను పిలిచి సమగ్రంగా దీన్ని పరిశీలించి మంత్రి గారిని చర్చించి పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ప్రశ్న వేసింది నేను. అర్ధ గంట సేపు ఉపన్యాసం చెప్పారు గానీ నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. వకీలు గారు బ్రహ్మాండంగా ఆర్గ్యుమెంటు చేశారు గానీ కేసు ఫెయిల్ అయినట్లుగా ఉంది. ఇందులో రెండు సీరియస్ అంశాలున్నాయి. ఒకటి మొత్తం 21 వేల గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంశం. అందులో పనిచేసే వాళ్లకు నెల, నెలా జీతాలుండవు. వాళ్లు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్లకు ఇచ్చే జీతాలు చాలా తక్కువ. వాళ్లకు రక్షణ లేదు. ఏ విధమైన గ్యారెంటీ

లేదు. అట్లాంటి వేల మంది పేదలకు సంబంధించిన అంశం ఇది. ప్రభుత్వం దగ్గర ఒక అగ్రిమెంటు చేసుకొని ఆరు నెలలైంది. ఆరు నెలలు అయిన తరువాత ప్రభుత్వం సమాధానం ఏమిటంటే పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఎంత కాలం పరిశీలనలో ఉంటుంది? రెండవ అంశం ప్రభుత్వానికి సంబంధించిన అంశం ఇది. ఒక ఒప్పందం చేసుకుంటే, ఆ ఒప్పందం ఎడల ప్రభుత్వం ఎట్లా వ్యవహరిస్తున్నదో దీన్ని బట్టి అర్ధమవుతున్నది. ఆ విధంగా వ్యవహరిస్తే ఎట్లా? ఎప్పటి లోపల పరిశీలిస్తారు? ఎప్పటి లోపల సమస్య పరిష్కరిస్తారు? ఈ రెండు అంశాలను నిర్దుష్టంగా చెప్పమని నేను కోరుతున్నాను. మళ్లీ ఒకసారి జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి వాళ్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలి. ఎప్పుడు పరిష్కారం చేస్తారో చెప్పండి?

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప : ఎంపిటీసీల జీతాల విషయం కూడా చెప్పండి సార్.

శ్రీ కె.జానారెడ్డి : ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపిపిల జీతాలన్నీ రిలీజ్ చేయడం జరిగింది. అందరికీ ఎరియర్స్‌తో సహా అందుతాయి. మూడు రోజుల క్రితమే జీఓ వచ్చింది. అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సలహాను స్వీకరిస్తున్నాను. కమీషనర్ గారు చర్చించిన మాట వాస్తవం. ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని మాత్రమే కమీషనర్ గారు ఒప్పందం చేసుకున్నారు. ప్రభుత్వానికి ప్రతిపాదించిన తరువాత దీంట్లో లీగల్ మరియు ఇతర ఫైనాన్షియల్ విషయాలు ఎన్నో ఉన్నాయి. అందువలన ఇందులో పంచాయతీ బోర్డు ఇన్వాల్వ్ అవుతుంది. వాళ్ల దగ్గర డబ్బు లేకుంటే పంచాయతీ ఇన్వాల్వ్ అవుతుంది. పోస్టులు శాంక్షన్ చేయకపోతే ప్రభుత్వం ఇన్వాల్వ్ అవుతుంది. ఇందులో ఎన్నో ఇన్వాల్వ్ అయి ఉన్నాయి. దీన్ని కూలంకషంగా అధ్యయనం చేస్తున్న విషయాన్ని సభ్యులు గమనించాలి. అయినప్పటికీ ఈ సమస్య ఎప్పుడో ఒకనాడు శాశ్వతంగా పరిష్కరింపబడాలి. మరలా మీరు ప్రశ్నలు అడగకుండా ఉండాలి. దీని కొరకు సాధ్యమైనంత త్వరగా రెండు నెలల్లో వీరిని సమావేశ పరచి వివరంగా తెలియచేయడానికి ఏర్పాటు చేస్తాం. ఇంతకు ముందే వాళ్లందరూ నా దగ్గరకి వచ్చినప్పుడు ఆ 500 మందిని వెంటనే రెగ్యులరైజ్ చేస్తామని కూడా చెప్పాను. ఇంకొక శుభవార్త ఏమిటంటే ఈ మధ్య ప్రభుత్వం క్యాజువల్ లేబర్‌కు రూ.100/-, ఫుల్ టైం వర్కర్లకు రూ.2600/-, పార్ట్‌టైము వర్కర్లకు రూ.1623/- లు పెంచాం. జనవరి నెల నుంచి దీన్ని అమలు చేస్తాం. ఇది కార్మికులందరికీ శుభవార్త అని నేను మనవి చేస్తున్నాను.

ఉ.11.00

**73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు బదలాయించిన అధికారాలు**

ప్రశ్న నెం.116 (5127)

డా. రాయపాటి శ్రీనివాస్,
శ్రీ కె. ఎస్.లక్ష్మణ రావు,
ఎం. ఎల్.సి.లు.,

**గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) రాష్ట్రంలో, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీరాజ్ సంస్థలకు బదలాయించినట్టి అధికారాల వివరాలేమిటి ;

బి) ఈ విషయంలో జారీచేసిన ఆదేశాలను సక్రమంగా అమలుపరచడం లేదనే విషయం వాస్తవమేనా ?

సి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ; మిగిలిన అధికారాలను ఎప్పటిలోగా బదలాయించడమవుతుంది.

**సమాధానం**

**గౌరవనీయ పంచాయతీరాజ్ శాఖా మంత్రి**

**(శ్రీ కె.జానారెడ్డి)**

ఎ) 10 వరుస శాఖలు అంటే వ్యవసాయ, పశు సంవర్ధన, మత్స్య పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పాఠశాల విద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖల అధికారాలను మంత్రిమండలి ఉపసంఘం సిఫారసుల ప్రకారంగా పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించడమయింది.

బి) లేదండీ.

సి) మిగతా అంశాలకు సంబంధించిన అధికారాలను త్వరతితగతిన అప్పగించడానికి ప్రభుత్వం కట్టుబడి వుంది.

శ్రీ కె. ఎస్.లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా ! 73వ రాజ్యాంగ సవరణ చేసి 18 సంవత్సరాలు పూర్తయినా దాని స్ఫూర్తి మాత్రం మన రాష్ట్రంలో ఇంకా పూర్తిగా అమలు జరగలేదు. ఆ సవరణలో 29 అంశాలమీద పంచాయతీరాజ్‌కు అవకాశాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. మిగిలిన అంశాలమీద అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఎప్పటిలోగా బదిలీ చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా ! ఎప్పటిలోగా అంటే సమయం చెప్పలేము. గ్రామ పంచాయతీలకు ఆర్థికపుష్టి కలుగచేసి, మిగిలిన డిప్టామెంట్‌లతో సమన్వయం చేసినప్పుడే స్వపరిపాలన సాగించడానికి వీలవుతుంది. తగిన నిధులు ఇవ్వకుండా కేవలం పవర్స్ మాత్రమే ఇస్తే న్యాయం జరిగే అవకాశం లేదు. అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా లోతుగా పరిశీలన చేస్తోంది. 73వ రాజ్యాంగ సవరణలోని 29 అంశాలలో ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యుషన్, ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూషన్ కూడా గ్రామ పంచాయతీలే చేసుకునే విధంగా చేర్చారు. అయితే పంచాయతీలు వెంటనే ఇవన్నీ చేయడానికి సాధ్యమవుతుందా? లేదా ? చూడాలి.

ఈ 29 అంశాలను పరిశీలిస్తే టోటల్ డిపార్టుమెంట్లన్నీ పంచాయతీలకు ట్రాన్స్‌ఫర్ అయిపోవాలి. అలాగే వాటికి కావలసిన నిధులు కూడా పూర్తి కావాలి. గవర్నమెంట్ వారే సబ్ గవర్నమెంట్‌ని అక్కడికి పంపాలి. ఈ విషయాలన్నీ చాలా ఆలోచించి వాటికి తగినటువంటి ఆర్థిక స్తోమత, అనుకూల పరిస్థితులను కలుగ చేసిన తరువాతనే బదిలీ చేయాలి. ఆ విధంగా చేయడానికి వివిధ డిపార్టుమెంట్‌లతో, గవర్నమెంట్‌తో, కేబినెట్‌లో టైం టు టైం చర్చించి సాధ్యమైనంత త్వరగా ఈ లక్ష్యం పూర్తి చేయడానికి నేను నా వంతు కృషి చేస్తాను. అలాగే ప్రతిపక్షంవారు వారి వంతు సలహాలు, సూచనలు అందజేయండి.

**<u>బి ఆర్ ఎస్ పథకం</u>**

ప్రశ్న నెం.117 (5247)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు,
శ్రీ జల్లి విల్సన్,
ఎం. ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) గ్రేటరు హైదరాబాదు పరిధిలోపల కొత్త గృహాల నిర్మాణాలు, ఇప్పటికే పూర్తి అయిన కట్టడాల క్రమబద్ధీకరణ కోసం ఉద్దేశించిన బి.ఆర్.ఎస్ పథకం 2010, డిశంబరు చివరినాటికి ముగిసిన విషయం వాస్తవమేనా ;

బి) క్రమబద్ధీకరణ కోసం సమయాన్ని పొడిగించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

**సమాధానం**

## <u>గౌరవనీయ మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి</u>
## <u>(శ్రీ ఎం.మహీధర్ రెడ్డి)</u>

ఎ) అవునండీ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, కార్పొరేషన్‌లకు ఇది వర్తిస్తుంది.

బి) లేదండీ.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా! గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో కట్టిన ఇళ్ళకు గతంలో ఇచ్చిన అప్రూవల్ ప్లాన్‌ను మార్చమని రెగ్యులరైజేషన్ స్కీమ్ క్రింద ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? దీనివల్ల మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎంత డబ్బు వచ్చింది? ఇంకా రెగ్యులరైజ్ కావలసినటువంటి బిల్డింగ్స్ ఉన్న అప్లికేషన్స్ ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అలాగే రెగ్యులరైజేషన్‌ను పొడిగించడానికి అవకాశం ఇస్తే గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు అదనపు ఆదాయం రావడానికి అవకాశాలున్న విషయాన్ని పరిశీలిస్తారా ?

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్‌గారు..

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (కందుకూరు) : అధ్యక్షా ! పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు అడిగినట్లుగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనేకాదు, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీ పరిధిలో కూడ ఈ యొక్క బిపిఎస్ పథకాన్ని పొడిగించాలని కొంతమంది కోరుతున్న మాట వాస్తవమే. అయితే ఇప్పటికే ప్రభుత్వం చాలా సుధీర్ఘమైన సమయాన్ని ఇచ్చింది. గతంలో అనేకమంది వ్యక్తులు, లోకల్‌బాడీల ఛైర్మన్‌ల విజ్ఞప్తి మేరకు రెండు, మూడు దఫాలుగా పొడిగించడం జరిగింది. మళ్ళీ దానిని పొడిగించడమనేది సాధ్యమయ్యే విషయం కాదు. అయినా పెద్దలు ఇచ్చిన సూచనల మేరకు పునఃపరిశీలన చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : రెగ్యులరైజేషన్ స్కీమ్ క్రింద ఎన్ని అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి ? ఇప్పటివరకు ఎంత డబ్బులు రెగ్యులరైజేషన్ ఫీజ్ కింద వచ్చింది?

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డి : అధ్యక్షా ! 27,860 అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.677.30 కోట్లు వసూలు అయ్యింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పెండింగ్ అప్లికేషన్స్ పూర్తి చేయడానికి ఎంత కాలం పడుతుంది ?

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డి : సజావుగా ఉన్న అప్లికేషన్స్‌ను అన్నింటినీ కూడ క్లియర్ చేయడం జరిగింది. సజావుగా లేని అప్లికేషన్స్‌ను, అవసరమైన డాక్యుమెంట్స్‌ను జతచేయని అప్లికేషన్స్‌ను రిజెక్ట్ చేసి సంబంధిత వ్యక్తులకు తెలియచేయడం కూడా జరిగింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా ! కొన్ని వేల అప్లికేషన్స్ వచ్చాయి, వాటిలో కొన్నింటిని ఆమోదించి, కొన్నింటిని రిజక్ట్ చేశామంటున్నారు. ఎవరికీ రెకమండేషన్ చేయడానికి నేను ఈ ప్రశ్న వేయలేదు. డబ్బు కట్టి మీరు పరిశీలన చేయకుండా ఉన్న అప్లికేషన్స్‌ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా !పెండింగ్ అంటూ ఏమీ లేవు. ఏవైతే సజావుగా ఉన్నాయో వాటన్నింటినీ క్లియర్ చేయడం జరిగింది. ఈ 27,860 అప్లికేషన్స్ ఉన్నాయని చెబుతున్నామో వీటికి సంబంధించిన సమాచారాన్ని అప్లికేషన్స్ ఫైల్ చేసేటప్పుడు పొందుపరచలేదు. వీటిని పొందుపరచమని చెప్పడానికి వారికి రెడ్ నోటీసులు జారీ చేసి తెలియచేయడం జరిగింది. కానీ ఇంతవరకు వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు. మొత్తం 2,05,022 టోటల్ అప్లికేషన్స్ రావడం జరిగింది. వాటిలో 27,860 అప్లికేషన్స్‌కు మాత్రమే సరియైన పత్రాలతో రానందువల్ల ప్రక్కన పెట్టడం జరిగింది.

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: میں ہمارے منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں روڈ وائنڈ نگ کے سلسلے میں کہ آپ کے پاس جتنے بھی regularization applications کے واسطے آئے تھیں، جس کا حساب بلدیا کے عہدیداروں نے کیا تھا اس میں اگر فیس 4 لاکھ 10 ہزار روپے مقرر کی گئی تھی تو ان عہدیداروں نے صرف 4 لاکھ روپے لکھ کردے دئیں اور 10 ہزار روپے نہیں لکھے، ہوسکتا ہے یہ ان کے حساب کی غلطی تھی۔ اسی طرح انہوں نے صرف 4 لاکھ روپے کا ہی notice issue کیا جس پر غریب عوام نے صرف 4 لاکھ روپے ہی جمع کردے۔ آج بلدیا کے عہدیدار وہ 10 ہزار روپے ادا کرنے کا مطالبہ کرر ہے ہیں اور یہ شرط لگائے کہ وہ رقم کا ڈرفٹ پورانی تاریخ پر تیار کردہ ہونا چاہئے جب ہی وہ اجازت دیتے نہیں تو نہیں دیتے، کیوں کہ ان کے پاس کچھ دلال ایسے ہیں جو اس قسم کا ڈرافٹ بنا کر رکھ لئے ہیں اور وہ اس کو زیادہ قیمت پر بیچ رہے ہیں، اگر ایک ڈرافٹ 10 ہزار روپے کا ہے تو وہ اس کو 15 ہزار روپے میں بیچ رہے ہیں، یہ پوری ملی بھگت چل رہی ہے اس معاملہ میں۔ جب روڈ وائنڈ نگ کا کام شروع ہوا تو غریب عوام کی پوری زمین مفت میں لے لئے اور اس کے معاوضہ میں مکانات بنا لو بولے تھے لیکن اب کہہ رہے ہیں کہ regularization کے لئے آپ کو اتنی فیس جمع کرنا ہے پھر بھی پرانے شہر کے غریب مسلمان پوری فیس جمع کرر ہے ہیں، اس کے باوجود بھی آپ لوگ بے ایمانی پر تلے ہوئے ہے۔ پورے عہدیدار کھا جارے صاحب لاکھوں روپے مارے اس کے اندر، ہماری زمین بھی گئی، گھر بھی گیا اس کے باوجود پیسے جمع کرے تو بھی اس پیوں کا بھی کچھ نہیں ہو رہا ہے۔

11.10 AM

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోడ్ల వైడెనింగ్‌లో సంబంధించి ఎవరైతే వాళ్ల స్థలాలను కోల్పోతారో, వాటికి సంబంధించి భవన నిర్మాణాల్లో అనుమతులకు మేము కొంత సడలింపులు ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సడలింపులు ఇచ్చినప్పుడు కూడా ఎట్లాగంటే అట్లా ఇళ్లు కట్టుకోమని కాదు. ముందు వాళ్లు మాకు ప్లాన్ కోసం అప్లై చేయాలి, అప్రూవల్ తీసుకోవాలి. దానికి సంబంధించి మేము ఏదైతే రిలాక్సేషన్ ఇస్తామో, ఆ ప్రకారం భవన నిర్మాణాలు చేసుకోవాలి. అట్లా చేసుకోకుండా అనుమతులు వస్తాయని అస్యూమ్ చేసుకుంటూ కట్టుకున్న భవనాలు మాత్రం తప్పకుండా ఈ చట్టపరిధిలోకి వస్తాయి. రెండవది అధ్యక్షా, ఏదైతే నాలుగు లక్షల రూపాయలు కట్టి...

శ్రీ ఇబ్రహీం బీన్ అబ్దుల్లా మస్కతిః ( హైదరాబాద్ ) అట్లా లేదు సార్. మీ చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్.. నేనప్పుడు ఎమ్మెల్యేగా వున్నాను. దారులెషిఫా నుండి హరీ బౌలీ దాకా మొత్తం భూమిని ఫ్రీగా తీసుకున్నారు. రాత్రికి రాత్రి కట్టారు. బండ్లు తీసుకునివచ్చి అక్కడ పెట్టారు. మీరంతా కూడా చూశారు. మీ ఆఫీసర్లు వచ్చి చూశారు. మీ ఆఫీసర్లు పర్మిషన్ ఇచ్చారు. డబ్బులు మింగేశారు. ఇంకా ఏం చేస్తారు? ఇప్పుడు కూడా అదే చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః వారు చెప్పినట్లు అప్లికేషన్లు పెండింగులో వున్నాయి.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, ఈ డబ్బులు మింగేసే విద్య మాకు తెలియదు గాని నేను చెప్పేది ఒకే ఒక్క విషయం. వారు చెప్పదల్చుకున్నది ఏమన్నా వుంటే.. ఇవి కేవలం ఆరోపణలు మాత్రమే. ఈ ఆరోపణల విషయమై స్పెసిఫిక్‌గా in writing తెలియజేయమని చెప్పండి. వెంటనే 15 రోజుల్లోపల సంబంధిత వ్యక్తులెవరైనా దోషులని తేలితే, వారిపైన చర్యలు తీసుకుంటూ, వాటన్నింటిపైనా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వేగ్‌గా మనం ఎక్కడో ఒక విషయాన్ని అస్యూమ్ చేసుకుని మాట్లాడితే మాత్రం మేము సమాధానం చెప్పలేం అధ్యక్షా.

MR. CHAIRMAN: **LCQ No. 5385 (118)** is postponed at the request of the Member. Now, Question No. 119, Sri Dadi Veerabhadra Rao garu, please put your question.

SRI DADI VEERABHADRA RAO: Sir, I put the question. ఛైర్మన్ గారూ.. ఈ ప్రశ్నకు సంబంధించి కాస్త లెంగ్తీగా డిస్కస్ చేయడానికి టైమివ్వాలి. నా రిక్వెస్టు ఏమంటే టైం సరిపోదు కాబట్టి, దీన్ని షార్ట్ నోటీస్ క్వశ్చన్ క్రింద హాఫ్ ఎన్ అవర్ డిస్కషన్‌గా కన్వర్ట్ చేసి, టీ బ్రేక్ తరువాత టేకప్ చేస్తే బాగుంటుందేమో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

డా. జె. గీతా రెడ్డిః ముందు జవాబును బట్టి మాట్లాడదాం సార్. Let me start the answer.

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పుడు చర్చ జరిపి, మళ్లా అంటే రెండు సార్లు అవుతుందేమో!

డా. జె. గీతా రెడ్డిః టైం సరిపోతుంది సార్. I don't think, it will require that much time.

-INTERRUPTIONS-

MR.CHAIRMAN: Half an Hour?

DR.J. GEETHA REDDY: I don't think it requires that. Let them ask, whatever they want. Let the answer start.

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పుడు చర్చ జరిపి, మళ్లా అంటే రెండు సార్లు అవుతుందేమో!

డా. జె. గీతారెడ్డిః రెండుసార్లు ఏం కాదు సార్. Let me commence Sir.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, దీని మీద నిన్న కూడా పువ్వాడ నాగేశ్వర రావు గారు చెప్పారు. రెవిన్యూ మినిస్టర్ గారు మాట్లాడుతూ రేపు ఇండస్ట్రీస్ మినిస్టర్ గారి ప్రశ్న కూడా వుంది, అప్పుడు అడగండి, వాళ్లు చెబుతారు అన్నారు. రెవిన్యూ మినిస్టర్ గారిని కూడా రమ్మనండి అని పువ్వాడ నాగేశ్వరరావు గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. ఈ ప్రశ్నపై చర్చ జరిగేటప్పుడు మీరు కూడా వుండాలండీ అని కూడా చెప్పడం జరిగింది. అలాగే మైన్స్‌కు సంబంధించింది కూడా దీంట్లో వుంది. సో, వీటన్నింటికి కూలంకశంగా మంత్రి గారు సమాధానం చెబుతానంటే మాకేమీ అభ్యంతరం లేదు.

డా. జె.గీతా రెడ్డి ( జహీరాబాద్ ) ః నా సబ్జెక్టు వరకే నేను చెప్పగలుగుతాను. అన్ని సబ్జెక్టులూ నేను చెప్పలేను. మీరిచ్చినటువంటి ప్రశ్నలను బట్టి నేను ఆన్సర్ ఇస్తాను. ఇంకా ఫర్దర్ డిస్కషన్ అవసరమా, లేదా అనేది దాన్నిబట్టి మీరు ఆలోచించండి. Let me start the answer.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః సార్, ఛైర్ యెడల గౌరవ భావంతో చెబుతున్నాను. పెద్దలంతా కూడా వున్నారు. ఎందుకంటే ఇందులో కొన్ని సాంప్రదాయాలు కూడా సృష్టించాం. బాధ్యతగా సమాధానం చెప్పించే వ్యవహారం కూడా మనం ఆలోచన చేస్తున్నాం. కానీ నిన్న కొన్ని క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేశారు. కానీ, నేను రెవిన్యూ మినిస్టర్‌గారు తతిమా ప్రశ్నలకు జవాబు చెప్పలేను, ఈ భూమికి సంబంధించినవి ఎంతిచ్చారనేది చెప్పగలుగుతాను, ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు రేపు వస్తారు అని చెప్పారు. అప్పుడు మీరు కూడా వుండండి అని నేను రిక్వెస్టు చేశాను. సీఎం గారిని కూడా అడిగాము. ఎందుకంటే, అవతల హౌస్‌లో ఏదో ఇబ్బందిపడిపోతున్నారు. మాకేమీ సంబంధం లేదు. మీరైతే ఏదైనా సెట్ చేయడానికి కూడా ఇబ్బందిపడుతున్నారు. మీకు కేవలం బెయిల్ అవుట్ అవ్వాలనే అభిప్రాయముంటే, నిజాయితీ వుంటే, మేము ఆరోపణలు చేయడం కాదు. స్పష్టమైన అభిప్రాయంతో మేం కొన్ని ప్రతిపాదనలు మీ ముందుంచి నిన్న కూడా చర్చించాం. నేననుకున్నాను – Government has a common responsibility. మీరు నిన్న ఏమని రికార్డుల్లోకి పోయారండీ? What the Hon'ble Minister for Revenue said yesterday? I think, రోశయ్య గారు కూడా ఇక్కడే వున్నారు. ఇక్కడ క్వోట్ చేయడం న్యాయం కాదు, బాగోదిక్కడ. ఎవరికి వాళ్లు మాకేమీ సంబంధం లేదు, నా వరకు నేను చెబుతాను అంటే.. ఈమె నా వరకు చెప్పడమేంటి? The Government has a common responsibility. లేకపోతే చీఫ్ మినిస్టర్‌ను రమ్మని చెప్పండి. అందుకని షార్ట్ డిస్కషన్..

MR.CHAIRMAN: I am not following, what you want to say…

DR. J. GEETHA REDDY: I could have provided whatever you required. నా ఆన్సర్‌తో మీకు సంతృప్తి లేకపోతే తరువాత మీరు నిర్ణయం తీసుకోండి సార్. Let us get going with the answer. What is that you need, we will provide.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః మాకేమీ అభ్యంతరం లేదండీ.

డా.జె. గీతారెడ్డి : ఒకవేళ సంతృప్తి లేకపోతే మళ్లా చెప్పండి. What exactly you want?

శ్రీ దానం నాగేందర్ః మినిస్టర్ గారి ఆన్సర్‌తో శాటిస్ఫాక్షన్ అయినా కూడా లేదని చెప్పొద్దు మీరు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అలాంటి అలవాటు మాకు లేదు నాగేందర్ గారూ.

## బ్రాహ్మణి స్టీలు, విమానాశ్రయాల పురోగతి

(

పశ్న నెం. (119 ) 5081

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అరికల నర్సారెడ్డి, వెంకట శివా రెడ్డి ముండ, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) వరుసగా కేటాయించిన 10,675 ఎకరాలు, 4000 ఎకరాల ప్రభుత్వ భూమిలో బ్రాహ్మణీ స్టీలు ప్లాంటు, విమానాశ్రయ నిర్మాణ పురోగతి ఏమిటి ;

ఆ) సదరు భూమిని తనఖా పెట్టడం ద్వారా బ్రహ్మణీ స్టీల్స్, హడ్కో, ఎస్‌బిహెచ్, యాక్సిస్ బ్యాంకు మున్నగు వాటి నుండి పొందిన రుణాల పరిమాణమెంత ;

ఇ) ఈ భూమిని, జిందాల్, లక్ష్మీమిట్టల్ మరియు జర్మనీ కంపెనీలకు విక్రయించాలని యాజమాన్యం ప్రతిపాదిస్తున్నదా ;

ఈ) అయితే, ప్రాజెక్టుల అమలులో విఫలమయినందున వారికి కేటాయించిన భూములను తిరిగి తీసుకోవడానికి చేపట్టిన చర్య ఏమిటి?

గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖామాత్యులు
(డా. జె. గీతారెడ్డి)

అ) బ్రహ్మణీ స్టీల్ ప్లాంటు నిర్మాణ కార్యకలాపాలలో స్థలాన్ని చదునుచేయడం, ప్రహరీగోడ, బ్లాస్ట్ ఫర్నేసు, సింటర్ ప్లాంట్ ప్రాంతంలోని సివిల్ పనులు, విద్యుత్తు సరఫరా పనులు, కట్టడం పనులు మొదలైనటువంటివి కొంతవరకు పూర్తయ్యాయి. ఫర్నేసు, సింటర్ ప్లాంటు కోసం పరికరాలు స్లీలు ప్లాంటు స్థలానికి చేరుకున్నాయి. పర్యావరణ అనుమతి రావలసివున్నందున విమానాశ్రయ పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

మూల కంపెనీ అంటే ఓబుళాపురం గనుల కంపెనీ కార్యకలాపాలను నిలిపివేసినందున, బ్రాహ్మణీ ఇండస్ట్రీస్ లిమిటెడు స్టీల్ ప్లాంటు పనులను నిలిపివేయడమయిందని కంపెనీ యాజమాన్యం తెలియజేసింది.

ఆ అండ్ ఇ) సదరు భూమిని తనఖాపెట్టి ఏదేని బ్యాంకు నుండి ఎలాంటి రుణాలను పొందలేదని కంపెనీ యాజమాన్యం తెలియజేసింది. తదుపరి, జిందాల్, లక్ష్మీమిట్టల్ లేదా ఏదేని జర్మనీ కంపెనీకి ఏదేని భూమిని విక్రయించేందుకు తాము ప్రతిపాదించలేదని యాజమాన్యం తెలియజేసింది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఇందులో మంత్రి గారు సమాధానం చెబుతూ మూల కంపెనీ అంటే ఓబుళాపురం గనుల కంపెనీ కార్యకలాపాలను నిలిపివేసినందున బ్రాహ్మణీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టీల్ ప్లాంటు పనులను నిలిపివేయడమైందని కంపెనీ యాజమాన్యం తెలియజేసింది. అక్కడ ఓ.ఎం.సీ తాలూకు వర్క్స్ ఆగిపోవడం వల్ల, స్టీల్ ప్లాంటు తాలూకు కన్‌స్ట్రక్షన్ ఆపుచేయడం జరిగిందని వారు తెలియపరచడం జరిగింది. రెండవది, ఈ బ్యాంకు లోను తీసుకోవడం గాని, భూమి తనఖా పెట్టడం గాని జరగలేదని చాలా స్పష్టంగా చెప్పారు. నిన్న మంత్రి గారు కూడా అదే సమాధానం చెప్పారు. ఇం కా మీరు చెక్ చేసుకోండి అనంటే.. అయినప్పటికీ నేను చెక్ చేసుకుంటాను. నేను కలెక్టర్ గారిని అడిగాను, కలెక్టర్ గారి నుంచి నివేదిక తెప్పించుకున్నాను, వారు ఎలాంటి బ్యాంకు లోన్లకు వెళ్లలేదని నిన్న మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. కాబట్టి, మేమేం అంటున్నామంటే దీనికి నీళ్లు లింకు పెడుతున్నారు. ఓ.ఎం.సీ ఏదైతే వుందో, అది నడిస్తేనే మేము ఇక్కడ ఫ్యాక్టరీ పెడతాము. అది నడవకపోతే మేం ఫ్యాక్టరీ పెట్టం. అది నడవలేదు కాబట్టి, మైనింగ్ ఆగిపోయింది కాబట్టి, మేము ఇక్కడ ఇండస్ట్రీ పెట్టేటటువంటి ప్రాసెస్ ఆగిపోయిందని ప్రభుత్వానికి సమాధానమిచ్చారు. ఎం.ఓ.యూ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు ఎం.ఓ.యూలో ఏమనిచ్చారు? A3 లో – "Brahmani Industries shall set up, with its own resources the Project with an investment of about Rs. 4,500 Crores in the I Phase, with Rs. 7,500 Crores in the II Phase and in III & IV Phases…" అని రెండిచ్చారు. వాళ్లకు రిసోర్సెస్ వున్నాయని, కాబట్టే వాళ్లకు మనం ఇవ్వడం జరుగుతుందని ఇచ్చి, ఇందులో ఒక ఎం.ఓ.యూ తేదీన. 21.05.2007 తీసుకున్నారు.

ఉ.11.20,

ఈ ఎం.ఓ.యు ప్రకారంగా చూసినట్లయితే ఇప్పటికే వర్క్సు కంప్లీట్ చేయాల్సినటువంటి అవసరం ఉంది. 2008 నాటికే ఈ వర్క్సు పూర్తి చేస్తామని తెలియపరిచారు. తరువాత 2009 కి పూర్తి చేస్తామని చెప్పారు. 2010 కి పూర్తి చేస్తామని గాలి జనార్ధన్ రెడ్డి గారు రకరకాలైన స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. ఇవాల్టి వరకూ కూడా పూర్తి చేసేటటువంటి పరిస్థితి ఏమాత్రం లేదు. చేతులెత్తేశారు. దాన్ని అమ్మేయడానికి కూడా ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. ఎం.ఓ.యు తాలూకూ validity మూడు, సంవత్సరాలు ఉంది. ఈ validity 2010 మే 20 కే పూర్తి అయింది. తరువాత ఎక్స్‌టెండ్ ఏమన్నా చేశారా ? కనీసం ఎక్స్‌టెన్షన్‌కు అప్లికేషన్ పెట్టారా? ఈ ప్రభుత్వం ఎక్స్‌టెన్షన్ ఇచ్చిందా? దాని వివరణ కావాలి. రెండవది, ఎం.ఓ.యు ప్రకారంగా గవర్నమెంటు ఆబ్లిగేషన్సు అన్నీ కూడా నెరవేర్చారు. గవర్నమెంటు ఆబ్లిగేషన్సులో మొత్తం 10760 ఎకరాలు ల్యాండు ఇవ్వడం జరిగింది. మైలవరం రిజర్వాయరు నించి వాటర్ ఇవ్వడం జరిగింది. కావలసినటువంటి అన్ని సదుపాయాలనీ ఇవ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో obligation as per Memorandum of Understanding, ఈ మూడు సంవత్సరాలకు సంబంధించిన పనులు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. విఫలమయినపుడు, ఎం.ఓ.యు అగ్రిమెంటు ఫెయిల యినప్పుడు దాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఉందా లేదా? ఎలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ అని కానీ, అదే విధంగా ఇప్పుడు ఇచ్చినటువంటి అనుమతులను రద్దు చేయాల్సినటువంటి భాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందా? లేదా? తరువాత ఒ.ఎం.సి తో లింకు పెట్టారు. ఓబులా పురం మైనింగ్ కంపెనీకి ఇది సబ్సిడరీ కంపెనీ అని కూడా రాశారు. అంటే ఓబులాపురం మైనింగ్ కంపెనీ సబ్సిడరీ కంపెనీ అని, ఈ ఎం.ఓ.యు కుదుర్చుకున్న తరువాత వాళ్లకి ఈ మైనింగ్ ఇవ్వడం, ల్యాండ్ ఇవ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో దీన్ని వాళ్ళు ఇంప్లిమెంటు చేయలేనటువంటి పరిస్థితుల్లో వున్నారు కాబట్టి ఇంతవరకు ల్యాండు ఎలాట్‌మెంట్ ఎందుకు రద్దు చేయలేదు? ల్యాండు రద్దు చేయమని ఇండస్ట్రీస్ డిపార్టుమెంటునించి ఇంతవరకు ఎందుకు రికమండేషన్స్ వెళ్లలేదు. కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి

ఫారెస్టు డిపార్టుమెంటు, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంటు వారు వీరందరూ కూడా ఆ పర్మిషన్లు రద్దుచేయమని స్పష్టంగా చెప్పడం జరిగింది. కానీ అనుమతులను సస్పెండు చేశారు తప్ప రద్దుచేయలేదు. వాటన్నిటినీ ఎందుకు రద్దు చేయలేదో మంత్రిగారు సమాధానం చెప్పాలనిఅడుగుతున్నాను. మూడవది, వాళ్ళు ఏమీ లోన్లుతీసుకోలేదని చెప్పారు. Sir, this is the document. యాక్సెస్ బ్యాంకు లో on 01.06.2009 లో రూ.350 కోట్లకి లోను sanction చేయడం జరిగింది. ఇందులో Rs.190 Crores of the L.C. Limit would become a sub limit of Term Loan sanctioned earlier to your Company. అంటే గతంలో కూడా వీళ్ళు లోను sanction చేసి ఉన్నారు. దానికి కంటిన్యుయేషన్ క్రింద దీన్ని ఇవ్వడం జరిగింది. అదికాక Remaining Rs.160 Crores of L.C. Limit would be against the Term Loan sanctioned from other Banks and Financial Institutions. ఇంకా ఇతర బ్యాంకులు, ఇతర ఇనిస్టిట్యూషన్లు కూడ లోన్లు ఇవ్వడం జరిగింది. దాన్ని మీట్ అవడం కోసం మళ్ళీ రూ.160 కోట్లని యాక్సెస్ బ్యాంకు వాళ్ళు ఇవ్వడం జరిగింది. దీనికి వాళ్ళు సొంత సెక్యూరిటీస్ ఇచ్చారేమో మన ప్రభుత్వం తాలూకూ సెక్యూరిటీ ఇవ్వలేదు అని ఈ సమాధానంలో రాయడం జరిగింది. Sir, under terms and conditions, the second condition of Security is first mortgage and Charge on all the Immovable and Movable Properties of the Project both present and future including the Project land of Acres.10,760. ఈ 10,760 ఎకరాలు ఏదైతే ప్రభుత్వం ఇచ్చిందో, దీన్ని కలుపుకొని తనఖా పెట్టడం జరిగిందని సెక్యూరిటీలో యాక్సెస్ బ్యాంకు వాళ్లు చాలా స్పష్టంగా ఇచ్చి, దీనిమీద లోను ఇవ్వడం జరిగింది. The Company should create mortgage of the Project Land in favour of Access Bank, within a period of one month from the date of opening of L.C's. That was the Security creation. ఇన్ని జరిగినపుడు మేమేమి చేయాలి సార్. రెవెన్యూమంత్రి గారు, అధికారికంగా పరిశ్రమల మంత్రిగారూ అదే సమాధానం చెపితే, Sir, is it not a breach of Privilege? సభను తప్పుదోవ పట్టించడం కాదా? ప్రభుత్వం మాకు సమాచారం ఇవ్వాల్సింది బదులు మేము సమాచారం ఇస్తే ప్రభుత్వం నడిపేదేముంటుందండీ.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారూ.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, ఇక్కడ నేనెవర్నీ కూడా ప్రొటెక్ట్ చేయడం లేదు సార్. దయచేసి వినండి. సీతారాములు గారూ మీరు పెద్దలు ఇది పెద్దల సభ ఇలాంటి అలిగేషన్స్ చేయడం మంచిదికాదు. I have to reply. Sir, they have to give me a chance.

(సభకు తీవ్ర అంతరాయం)

డా. జె. గీతారెడ్డి : నా జవాబు వచ్చిన తరువాత ఏమి చేసుకుంటారో చేయండి. Let me give my reply.

శ్రీ చేరుపల్లి సీతారాములు : Sir, this is a different aspect.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్ర రావు గారు is a very capable Member of this House. ప్రశ్నలు వేసిన తరువాత సమాధానం చెప్పడం నా బాధ్యత. మధ్యలో అందరూ మాట్లాడితే It's not on. జవాబుచెప్పిన తరువాత మీరు మాట్లాడండి. We are all educated people here. మీరు సమాధానం ఇవ్వనిస్తే గదా..... సమాధానం చెప్పాలా వద్దా.

MR. CHAIRMAN: Please take your seats.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు దాడి వీరభద్రరావు గారు లింకింగ్ అప్ ఓఎంసి ని బ్రహ్మణి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కి లింకప్ చేశారంటే అది సబ్సిడరీ కంపెనీ అని వారికి తెలుసు మాకు తెలుసు. ఎక్స్‌టెన్షన్ అనేది ఏమీ లేదు సార్ ఇక్కడ మరి మైలవరం రిజర్వాయర్ వాటర్ ఇచ్చినారు, ల్యాండు ఇచ్చినారని చెప్పినారు. అది ఒక వెనుకబడిన కడప ప్రాంతం ఆ భూమిలో ఎక్కడ నివాసం అనేది లేదు రాళ్ళు రప్పలతో ఉన్నటువంటి భూమి అది. దానికి వాళ్ళు రూ.18000/- ఎకరం కట్టి 2007 లో తీసుకోవడం జరిగింది. దాని ద్వారా airport కి 4000 ఎకరాలు రూ.25000/- ఒక ఎకరానికి కట్టి ఈ రెండిటికీ కలిపి దాదాపు రూ.27 కోట్లు గవర్నమెంటుకి ఎలివేషన్ కి వచ్చింది. ఆ తరువాత loans from Access Bank తీసుకున్నారు అని వీరభద్రరావుగారి దగ్గర వున్నటువంటి డాక్యుమెంటు చూపించారు. ఈ ప్రశ్నలు వచ్చాయని తెలిసిన తరువాత అఫీషియల్ గా మేము concerned people కి మీరేమయినా బ్యాంకు లోన్లు తీసుకున్నారా మాకు తెలియపరచండి.

ఉ.11.30

DR. J.GEETHA REDDY: Sir, I have received a letter from the Project In-Charge, Dt.01.03.2011, which states that the loans are not obtained from any Bank on Mortgage of the land. This is the information which I received.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎవరిచ్చారు లెటర్?

DR. J.GEETHA REDDY: This letter was sent by the Project In-charge, Brahamani Industries Limited.

("సభకు అది బైండింగా " అంటూ తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, సభకు ఇది బైండింగ్ కాదు కాని, నా దగ్గరున్న సమాచారాన్ని తెలియజేస్తున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

DR. J.GEETHA REDDY: I can only go by the document which I have.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ ( పశ్చిమ గోదావరి ) : అధ్యక్షా, కంపెనీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని సభకు తెలియజేస్తారా?

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, వాళ్లు లోన్ తీసుకోలేదని చెబుతున్నారు.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఆ ప్రాజెక్ట్ ఇన్-చార్జ్ ఇచ్చిన రిపోర్టుపై ప్రభుత్వం ఆధార పడితే ఎలా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఆ కంపెనీ యాజమాన్యంపై ఆధారపడితే, ప్రభుత్వం ఎందుకు?

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, ఒక సెకండ్ వాళ్లు కూర్చుంటే, అన్ని విషయాలు తెలియజేస్తాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు సమాధానం చెబుతున్నారు కదా. యాదగిరి గారూ, లక్ష్మీనారాయణ గారూ, దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి. యాదగిరి( ఆదిలాబాద్ ) : అధ్యక్షా, వారెవరు సమాధానం పంపించడానికి ? కంపెనీ గుమస్తాగా పని చేసే వాళ్లు తప్పుడు నివేదిక ఇస్తే మేము వినాలా?

DR. J.GEETHA REDDY: Sir, We have written a letter to Brahamani Industries Limited. ఫిబ్రవరి, 25 న కంపెనీకి లెటర్ వ్రాస్తే, మార్చి, 3వ తేదీన సమాధానం వచ్చింది. ఈ ప్రశ్న హౌస్‌లో వచ్చినప్పుడే we have taken a decision and decided to issue Show Cause Notice stating that why we should not take the land back. గౌరవ ప్రతిపక్ష సభ్యులు అడగడానికి ముందుగానే ప్రభుత్వం ఫాలో చేయడం జరిగింది. మొత్తం 10 మిలియన్ టన్నుల స్టీల్ గురించి, నాలుగు ఫేజ్‌లలో ఫ్యాక్టరీని కడతామని వాళ్లు ఎం.వో.యులో తెలియజేయడం జరిగింది. Sir, I will read them perfectly, so that there will not be any mistake. Accordingly, in Phase-I two million tones of Steel, investment of Rs.4000 Crores during the year 2009.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, భూమిని తాకట్టు పెడుతున్నారని డాక్యుమెంట్ల ద్వారా మాకు తెలిసింది. తాకట్టు పెడుతున్నారా ? లేదా? చెప్పమనండి.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు వారి దగ్గరున్న డాక్యుమెంట్లను ఇచ్చారు కాబట్టి we will certainly get it and examine. I can only go with the information which I have. We have taken in four phases, First Phase, Second Phase, Third Phase and Fourth Phase ఈ విధంగా నాలుగు ఫేజ్‌లలో కడతామని తెలియజేసిన విషయాన్ని సభకు చెప్పాల్సిన అవసరం ఉంది. మొదటి ఫేజ్‌లో 2009వ సంవత్సరానికల్లా 2 మిలియన్ టన్నుల స్టీల్‌ను పెట్టుబడి తీసుకువచ్చి చేస్తామని చెప్పిన విధంగా చేయలేదు. That has not happened**.** As per Memorandum of Understanding, we are in the process of issuing Show Cause Notice. Government is on the right track. We are also interested to safeguard the interest of the State. రాష్ట్రాన్ని మేమేమి ఎవరికీ తాకట్టు పెట్టడం లేదు and we have not given any incentives also. 2007 వ సంవత్సర నుండి 2017 వ సంవత్సరం వరకు నాలుగు ఫేజ్‌లలో టోటల్‌గా రూ.20,000 కోట్లను పెట్టుబడి పెడతామని ఎం.వో.యులో పేర్కొనడం జరిగింది. దాని ప్రకారం, ఇప్పటివరకు కొన్ని నిర్మాణాలు చేశారు. వాళ్లు నిర్మాణాలు ఎలా, ఏ విధంగా కట్టారనే దాని గురించి నిన్ననే మా అధికారులు వెళ్లి ఫొటోలు తీసుకు రావడం జరిగింది. ఇంతవరకు రూ.1350కోట్లు ఖర్చు పెట్టి కొన్ని నిర్మాణాలు చేసినటువంటి వాటి వివరాలను ఇచ్చారు. Sir, I am sending you the detailed information with the Photographs. When we make

some allegations, we should also know what exactly happening. వెరిఫికేషన్ కూడా చేయించాలని ఛైర్మన్ గారికి ఈ ఫొటోలన్నింటిని పంపిస్తున్నాను.

(ఆ సందర్భంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన ఫొటోలను గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

We have to examine. There are some details regarding పవర్ ప్లాంట్లు నిర్మించడం, 43 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడను కట్టడం, అక్కడ ఆఫీస్ స్పేస్ కట్టడం, 13 సబ్-స్టేషన్ల నిర్మాణం, 18 హైమాస్ లైట్లను పెట్టడం వంటివన్నీ చాలా చేశారు. ఇంకా చేస్తున్నారు. ఈమధ్య వాళ్లకు ఏమైందంటే... When the Central Bureau of Investigation has closed their accounts.....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సీబీఐ దాడులు ఎప్పుడు జరిగాయి?

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, అక్కడ పనులన్నీ మొన్నటి వరకు కొనసాగాయి. నవంబర్, 2010 వ సంవత్సరంలో సీబీఐ దాడి చేసి అకౌంట్స్‌ను సీజ్ చేసిన తరువాత అక్కడ ఫ్యాక్టరీ పనులన్నీ ఆగిపోయాయి. Because there is no financial transaction between the OMC.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు బయాస్డ్ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఓ.ఎం.సీకి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏజెంట్ కాకపోయినా, ఓ.ఎం.సీని డిఫెండ్ చేస్తూ మంత్రిగారు మాట్లాడుతున్నారు.

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, నేనేమి డిఫెండ్ చేయడం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు డిఫెండ్ చేస్తున్నారు. This is my allegation. It is proved on the Floor of the House.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇంతకుముందు సీతారాములు గారు అన్న మాటలనే నేను కూడా ఇప్పుడు అంటున్నాను. ఈ ప్రభుత్వం బ్రాహ్మిణి స్టీల్‌తో, ఓ.ఎం.సీతో కుమ్మక్కైపోయిందని అంటున్నాను.

(షేమ్, షేమ్ అని ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

దీనిలో ఏ మాత్రం సందేహం లేదు. 2009 వ సంవత్సరం నాటికి ఫస్ట్ ఫేజ్‌ను, 2011 వ సంవత్సరం నాటికి సెకండ్ ఫేజ్‌ను కూడా దాదాపు పూర్తి చేయాల్సిన కంపెనీ అటు ఫస్ట్ ఫేజ్‌ను పూర్తి చేయక, ఇటు సెకండ్ ఫేజ్‌ను పూర్తి చేయకుండా, రెండు ఫేజులలో ఫెయిల్ అయినా, ప్రహరీ గోడ కట్టారనీ, నాలుగు షెడ్లు కట్టారని మంత్రి గారు డిఫెండ్ చేస్తున్నారు. సీబీఐ వారు అక్కౌంట్స్‌ను సీజ్ చేసినందున పనులను ఆపి వేశారంటున్నారు. సీబీఐ నిన్న కాక, మొన్న వాళ్ల అకౌంట్స్‌ను సీజ్ చేసింది. అంతకు ముందే వర్క్‌ను ఆపివేశారు. తరువాత, వాళ్ల స్వంత నిధులతో కంపెనీని స్టార్ట్ చేస్తామని ఎం.వో.యూలో చెప్పడం జరిగింది. భూమిని ఇస్తున్నాం లేక ఖనిజ సంపదను ఇస్తున్నాం, వాటిని అమ్ముకొని ఫ్యాక్టరీలో పెట్టుబడిగా పెట్టుకో అంటే ఎటువంటి సామాన్య మానవుడైనా చేయగలడు. స్వంత నిధులతో ఫ్యాక్టరీని స్టార్ట్ చేస్తామని ఎం.వో.యులో సంతకం చేశారు. వాళ్ల స్వంత నిధులను ఎక్కడ పెట్టారు? బ్యాంకుల నుండి రూ.350కోట్లు అప్పు తీసుకోవడమనేది జరిగింది.

రెండవది, ఆడిట్ రిపోర్ట్ల ప్రకారం గత మూడు సంవత్సరాలలో ఓబుళాపురం కంపెనీ రూ.1320కోట్ల లాభం గడించిందని గత సంవత్సరం శ్రీ గాలి జనార్ధన్ రెడ్డి గారు ఇచ్చిన స్టేట్మెంట్ను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ డబ్బును బ్రాహ్మిణి స్టీల్స్లో పెట్టుబడిగా పెట్టానని ఆయన గారే స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారేమో, రూ.1350కోట్లను ఇప్పటివరకు ఖర్చు పెట్టారని అంటున్నారు. ఈ రూ.1350కోట్లు ఎక్కడి నుండి వాళ్లకు వచ్చాయి? రూ.1350 కోట్లలో రూ.1320కోట్లను ఓ.ఎం.సీ నుండి ఇనుప ఖనిజాన్ని అమ్ముకొని వచ్చిన లాభాల నుండి ఖర్చు పెట్టడం జరిగిందని ఆయనే చెప్పడం జరిగింది. దీనిలో వారి స్వంత నిధులేమి లేవు. ఉన్న మైన్స్ను అమ్ముకోవడం జరిగింది. ఆడిట్ రిపోర్ట్ల ప్రకారం కాకుండా, మనకున్న లెక్కల ప్రకారం చూసినట్లయితే.. ఖచ్చితంగా, కోటి మిలియన్ల టన్నులకు పైగా ఇనుప ఖనిజం వస్తుందని వాళ్లు ఎక్స్పెక్ట్ చేయడం జరిగింది. దీని ప్రకారం, రూ.10,000కోట్ల కన్నా ఎక్కువగా లాభాలు వచ్చాయనే ఉద్దేశ్యంతో సీబీఐ రంగంలోకి దిగడం జరిగింది. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం జరిగింది. ఆల్మోస్ట్, వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన స్టేజ్ వచ్చింది. క్రిమినల్ నేచర్ ఉన్న ఒక వ్యక్తిని ఈరోజు సపోర్ట్ చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంటుందా? పైపెచ్చు, they have cheated you. అప్పులు ఏమీ తీసుకోలేదని కంపెనీ ఇన్ఫార్మ్ చేసిందని మంత్రి గారు అంటున్నారు. నిన్న కూడా రెవెన్యూ మంత్రి గారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సమాచారం ఇచ్చారని చెప్పడం జరిగింది. తప్పుడు సమాచారం ఇచ్చిన జిల్లా కలెక్టర్ను ఇప్పుడు సస్పెండ్ చేస్తారా? ప్రభుత్వానికి ఒక జిల్లా కలెక్టర్ ఇవ్వాల్సిన సమాచారం ఇదేనా? అంటే మేమే అన్నీ వెతుక్కొని ప్రూవ్ చేసుకోవాలా? ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా? నిజానిజాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? ఓ.ఎం.సీ ద్వారా వచ్చిన రాబడిని కూడా వీళ్లు స్టీల్ ప్లాంట్ కోసం ఖర్చు పెట్టలేదని తెలుస్తోంది. వాళ్లు ఆ సొమ్మునైనా ఖర్చు పెట్టినా, ఇప్పటికి స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తయి ఉండేది. అది కూడా చేయకుండా, ఫండ్స్ను డైవర్ట్ చేసుకోవడం జరిగింది. అలా చేసుకోవడమే కాకుండా, ఈరోజు దీనిని బేరం పెడుతున్నారు.

ఉ. 11.40

అధ్యక్షా, మంత్రిగారు దీనిని బేరం పెట్టలేదని చెబుతున్నారు గానీ, దీనిని బేరం పెట్టారు. ఫొటోస్ వచ్చాయి, విజిట్ చేశారు, జర్మనీ టీం వచ్చింది, ఆక్సిస్ బ్యాంకు తాలూకు రిపోర్ట్స్ అందచేశారు. అయితే ఇందులో చాలా అప్పులు ఉన్నాయి, ఇదంతా పెద్ద కుంభకోణమని వారు వెనక్కి వెళ్లిపోవడం జరిగింది. ఇంత జరిగిన నేపథ్యంలో మంత్రిగారు – ఫైల్ ప్రాసెస్ చేశాము, we are going to take action అంటున్నారు, ఇంతవరకూ చర్యలు ఎందుకు తీసుకోలేదని నేను స్పష్టంగా అడుగుతున్నాను. ఓఎమ్సి ఇచ్చినటువంటి పర్మిషన్లను ఎందుకు రద్దు చేయలేదని నేను తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవది ఎమ్ఓయు టైం అయిపోయింది. అంటే deemed to be cancelled. కాన్సిల్ చేయకపోయినా అది కాన్సిల్ అయినట్లే. దీనిమీద చర్య తీసుకొని ల్యాండ్ను స్వాధీనం చేసుకుంటారా? ఓఎమ్సి లో గానీ ఇతరత్రా ఛీట్ చేసినందుకు అతని మీద క్రిమినల్ యాక్షన్ తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు ( కడప ) : అధ్యక్షా, 'విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు' అనే నినాదంతో ఇరవై సంవత్సరాల ఉద్యమం ఫలితంగా విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్ రావడం జరిగింది. అక్కడ ఎంప్లాయిమెంట్కూడా వచ్చింది. ఇచ్చిన టైం లో ప్రాజెక్టులు పూర్తి కావడం లేదనుకుంటే ఈ రాష్ట్రంలో ఇచ్చినవన్నీ కాన్సిల్ చెయ్యవలసి ఉంటుంది. ఎక్స్టెన్షన్ ఆఫ్ టైం ఇస్తూ, ఇండస్ట్రీస్ను తెచ్చుకునే మార్గాన్ని

అన్వేషించాలని నేను ప్రతిపక్ష నేత దృష్టికి తీసుకురాదలచాను. తొండలు గుడ్లు పెట్టనటువంటి పనికిరాని ప్రాంతంలో ఇండస్ట్రీస్‌ను తీసుకురావాలనే దృక్పథంతో దీనిని తీసుకువచ్చారు. ఓఎమ్‌సి మైనింగ్ ఇచ్చినప్పుడు అక్కడ తీసిన ఓర్‌ను ఈ ఇండస్ట్రీస్‌లో వాడుకోవాలనే కండిషన్ పెట్టినట్లు నేను విన్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, చెంగల్రాయుడుగారు ప్రశ్న వేస్తున్నారా? సమాధానం చెబుతున్నారా అనేది అర్థం కావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, ఒక పరిశ్రమను తేవాలంటే ఎన్ని ఇబ్బందులు పడాలో నేను గమనిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఒక ఇండస్ట్రీ తీసుకురావడానికి ...... ఇక్కడ ఆటమిక్ ఎనర్జీ ఇండస్ట్రీస్ తీసుకురావడానికి కడప జిల్లా ప్రజానీకం నిండు హృదయంతో ఆక్సెప్ట్ చేసింది. దానిని మీరు క్లోజ్ చేయాలని అనుకుంటున్నారా? పండిట్ నెహ్రూగారు ఇచ్చిన స్ఫూర్తి దెబ్బతింటుంది. ఈ విధంగా అయితే, పారిశ్రామికీకరణ ద్వారానే దేశ ప్రగతి సాధ్యం అవుతుందనే స్ఫూరి దెబ్బతింటుంది.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు తమతమ స్థానాలలో లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. CHAIRMAN : I am not able to proceed, House is not in order. Industries Minister...

(అంతరాయం)

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, నిజంగానే మనం కొంత కంపారిజన్‌లోకి వెళ్లాలి. ఏ ఇండస్ట్రీ ఆన్‌టైం కంప్లీట్ అవుతుంది సార్? That is one thing, we are not backing them. We have already taken a decision.

(గౌరవ ప్రతిపక్ష నేత వైపు నుండి అంతరాయం)

Sri DADI VEERABADRA RAO: We strongly object Sir. ఎమ్ఒయు కి విలువలేదా?

డా. జె. గీతారెడ్డి : అందుకే కదా మేము యాక్షన్ తీసుకుంటున్నాము. We are taking action now, Veerabadhra Rao Garu, we have already signed the file which has moved to take action and give them a show-cause notice. షోకాజ్ నోటీసుకు వారు ఇచ్చిన సమాధానంపైన మేము యాక్షన్ తీసుకోవలసి ఉంటుంది.

(అంతరాయం)

సార్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి ఇంతకు ముందు శ్రీ బి. చెంగల్రాయుడు మాట్లాడారు. నాకు కూడా గుర్తొస్తోంది. దాదాపు ఇరవై ఒక్క వేల ఎకరాలు తీసుకోవడం జరిగింది. 14 గ్రామాలను షిఫ్ట్ చేయవలసి వచ్చింది. మొత్తం పూర్తవడానికి 19 సంవత్సరాలు పట్టింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అది పబ్లిక్ సెక్టార్ కంపెనీ. దానికీ దీనికి కంపారిజనా?

డా. జె. గీతారెడ్డి : సార్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పోరాటంలో 32మంది చనిపోయారు, దానిని వీరంతా మరచిపోయారు.

(ప్రతిపక్ష సభ్యులవైపు నుండి అంతరాయం)

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes Tea Break.

(The House then adjourned at 11.48 a.m.)

మ.12.10

(THE HOUSE REASSEMBLED AT 12.18 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No.2, all the papers are deemed to be laid on the Table.

**PAPERS LAID ON THE TABLE OF THE HOUSE**

1. A copy of the 47th Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2006-2007, as required Under Section 33(4) of the Road Transport Corporations Act, 1950.

2. A copy in each of the Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the years 2007-2008 and 2008-2009, as required under Section 33(4) of the Road Transport Corporations Act, 1950.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇంతకు ముందు సభను ఎడ్జర్న్ చేసేటప్పుడు Sir, we stood on our legs, you have permitted me at that time. నా ప్రశ్న తిరిగి వేయకుండానే మంత్రిగారు రిప్లై ఇస్తారని, మళ్ళీ నా దగ్గర ఉన్న మైకును వారికి ఇచ్చాను. నాకు మైకు ఇచ్చి, నా హక్కును కాపాడమని మిమ్మల్ని అడుగుతున్నాను. ఒక logical end లో ఇంతకు ముందు మినిస్టరు గారు కమిట్ చేశారు. ఒక వేళ ఈ ప్రశ్నకు సంబంధించి అపోజిషన్ లీడర్స్, ఫ్లోర్ లీడర్స్ శాటిస్‌ఫై అవకపోతే, దీనిమీద డిస్కషన్‌కు మేమందరం అడిగాము. మీరు కూడా అవసరం వస్తే, చూద్దామన్నారు. ఈరోజు ఆ అంశానికి సంబంధించి పూర్తిగా సమాధానం చెప్పకుండా, ఈ సభ తిరిగి రెగ్యులర్ బిజినెస్‌లోకి వెళ్ళడం సాధ్యం కాదు సార్. అందుకని గౌరవ మంత్రిగారిని పిలిపిస్తే, మేము అడిగిన ప్రశ్నకు సంబంధించి మీరు షార్ట్ డిస్కషన్‌కు అలౌ చేస్తామని అన్నారు, లేకపోతే మీ ఆర్డర్ ప్రకారం ఏ విధంగా కల్పించే పరిస్థితి ఉందో, ఆ విధంగా కల్పించాలి సార్. Let us present. I want to ask some questions you have permitted me at that time.

మ.12.20

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మంత్రి గారు చర్చ ప్రారంభిస్తూ అన్నారు, నేను సమాధానం చెబుతాను, వారికి సంతృప్తి కలిగితే సరే, లేనట్లయితే మళ్లీ చర్చిద్దామని చెప్పడం జరిగింది. తమరు ఇచ్చిన సజెషన్ కూడా కాదని మంత్రి గారు దానిని ఇనీషియేట్ చేసారు. అది మాకు సంతృప్తికరమైన సమాధానం కాదు. మంత్రి గారి సమాధానం సగంలోనే ఆగిపోయింది. అటువంటి పరిస్థితులలో మంత్రి గారు రావాలి కదా వారు తిరిగి సమాధానం చెప్పాలి కదా.

ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ప్రధానమైన సమస్య. నిన్న మంత్రి గారు చెప్పారు. పరిశ్రమల శాఖా మంత్రి గారు రేపు మీకు సరియైన సమాధానం చెబుతారని చెప్పారు. ఇద్దరు మంత్రులు వచ్చి కూడా దీనికి సరియైన సమాధానం చెప్పకపోతే ఎట్లా సర్ ? ఇప్పుడు మంత్రి గారిని పిలిపించండి.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మంత్రి గారు సమాధానం చెప్పేటపుడు తమరు ఎడ్జర్న్ చేయడం జరిగింది. కాబట్టి దానిని కంటిన్యూ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ : దానిని కంటిన్యూ చేసే క్వశ్చనే లేదు. మనం ఇప్పుడు ఏమి చేద్దామనేది చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు : హాఫ్ యాన్ అవర్ డిబేట్ క్రింద దానిని కన్వర్ట్ చేసి ఇప్పుడు కంటిన్యూ చేయాలి. మేము ముందరే కోరాము. అది మా రిక్వస్ట్.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సభను వాయిదా వేసి రికార్డులను చూద్దాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.CHAIRMAN: I cannot revive the same question. If you can come in a different form, I will examine and take necessary action.

( తిరిగి అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : నన్ను ఆన్సర్ చేయనివ్వండి, శాటిస్‌ఫై కాకపోతే మళ్లీ కంటిన్యూ చేద్దామని చెప్పారు.

( తిరిగి అంతరాయం )

DR. (SMT.) J. GEETHA REDDY: It seems that they are not in a mood to listen to me. Even before I could give my answer, we can understand that they are not interested to listen to what the Government is prepared to reply. As alleged by them, this Government is not backing anybody. మేము ఆల్‌రెడీ నోటీసు కూడా డ్రాఫ్ట్ తయారు చేసుకుని వున్నాము.

( తీవ్ర అంతరాయం )

మిస్టర్ చైర్మన్ : వీరభద్రరావు గారూ, we will discuss this subject at a latter date. I will discuss with all the Floor Leaders including the Minister and decide as to when to post it for further discussion again.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు ): సర్, కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ...

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎవరికీ కొమ్ము కాయదు. నిన్న తీర ప్రాంతమంతా ఒకటే కంపెనీకి కట్టబెట్టారని శాసన సభలో చర్చ జరిగినపుడు ముఖ్యమంత్రి గారు ఇంటర్‌వీన్

అయి నేను టోటల్‌గా రెవ్యూ చేస్తానని చెప్పడం జరిగింది. మేము ఏ కంపెనీకి సపోర్ట్ చేయవలసిన అవసరం లేదు.

ఈ సందర్భంగా ఒకటే రిక్వస్ట్ చేస్తున్నాను. ఆ రోజులలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కడప జిల్లా జమ్మలమడుగు మరీ బాక్‌వర్డ్ ఏరియా, జమ్మలమడుగులో ఫ్యాక్టరీ రావాలి, నిరుద్యోగ సమస్య వల్ల ఫ్యాక్షన్ పెరుగుతోంది, అందువల్ల అక్కడ పెద్ద ఇండస్ట్రీ కావాలనే ఉద్దేశ్యంతో దానిని తీసుకువచ్చారు. ఆ జిల్లా వాసిగా నేను అనేది, మీ రూల్స్ అండ్ ప్రొసీజర్స్ ఫాలో అవుతూ మాకు ఇండస్ట్రీ పెట్టించండని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ చైర్మన్ ః వారు చెప్పింది మీరు విన్నారు కదా. రెవ్యూ అనే మాట వారి నోటి నుంచి వచ్చింది కదా.

( తిరిగి అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు ః సర్, అది వేరే ఇస్యూ.

( తిరిగి అంతరాయం )

డా. జె. గీతారెడ్డి ః వయొలేషన్స్ వుంటే యాక్షన్ తీసుకునేందుకే కదా షోకాజ్ నోటీసు ఇచ్చింది. వారు 2009లో ఫస్ట్ ఫేజ్ కంప్లీట్ చేస్తామన్నారు, కంప్లీట్ చేయలేదు. అందుకే వారికి షోకాజ్ నోటీసు ఇచ్చేందుకే డ్రాఫ్ట్ కూడా తయారు చేసుకున్నాము.

( తిరిగి అంతరాయం )

రెసెషన్ అయింది, అదయిందని అంటే, even before this question came up before this House, we had already initiated the action. అది మీరు అప్రీషియేట్ చేయండి. మేము యాక్షన్ తీసుకునేందుకు వెనుకాడడం లేదు. After serving Show Cause Notice to the said Company and after having received the explanation from them, the Government would explore the possibility of taking action against them as per the rules and regulations.

( తీవ్ర అంతరాయం )

మిస్టర్ చైర్మన్ ః దీని మీద డిస్కషన్ అవసరం లేదు. I will discuss with all the Floor Leaders including the Minister and decide as to when to take up this subject. Till then, I request all of you to please cooperate with the Chair to complete the remaining business of the House. అంత కంటే ఎక్కువగా దీని మీద ప్రొలాంగ్ చేయడం బాగోలేదు.

( తిరిగి అంతరాయం )

Now the Question Hour is over. I will take up the other agenda which is before the House.

(Interruptions)

As you have all said, it is an important subject. I have already informed you that I will take up this subject at a latter stage.

శ్రీ దాడి వీరభద్రరావు ః సర్, ముందరే మేము చెయిర్‌ను రిక్వస్ట్ చేయడం జరిగింది. ఎందుకంటే ఇది ఐదు నిమిషాలలో తేలిపోయేది కాదు. టీ బ్రేక్ తరువాత షార్ట్ నోటీసు క్వశ్చన్ క్రింద తీసుకోవడానికి రిక్వస్ట్ చేయడం జరిగింది. తమరు వారి అభిప్రాయం కూడా అడిగారు. మంత్రి గారు నేను సమాధానం చెబుతాను, వారు సంతృప్తి చెందకపోతే అప్పుడు మీరు అలా చేయండని అన్నారు. మేము సంతృప్తి చెందలేదు. మేము సంతృప్తి చెందకపోతే హాఫ్ యాన్ అవర్ డిస్కషన్ పెట్టుకుందామనే అంశం ఇంప్లయిడ్. హాఫ్ యాన్ అవర్ డిస్కషన్‌కు వారు ఒప్పుకున్నట్లే కదా.

MR. CHAIRMAN: I will examine the records. As I have already told you, I will discuss with all the Floor Leaders as well as with the Minister in my chambers and take a decision.

DR. (SMT.) J. GEETHA REDDY: Sir, let me please submit మీరు యాక్సిస్ బ్యాంకు నుంచి ఇన్‌ఫర్మేషన్ డౌన్‌లోడ్ చేసుకున్నామని అంటున్నారు. వారు ల్యాండ్ మార్ట్‌గేజ్ చేశారని అన్నారు. మా దగ్గర వున్న ఫాక్ట్స్ ఏమిటంటే, బ్యాంకు లోన్‌కు ల్యాండ్ మార్ట్‌గేజ్ చేస్తామని కలెక్టర్ గారు చెప్పినా, the District Collector has refused to accord permission to them because they are not expected to do suo motu mortgage and even if they mortgage that property, we will definitely take criminal action against them as per the procedure.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

శ్రీ దాడి వీరభద్రరావు ః సర్, గవర్నమెంట్ ఇచ్చిన రిప్లయ్‌లో మొత్తం 4 రిప్లయ్స్ ఇచ్చారు. అంతా మొత్తం మేనేజ్‌మెంట్ వారు ఈ రకంగా చెప్పారని, మేనేజ్‌మెంట్ యొక్క ప్రతినిధిగా సమాధానం ఇవ్వడం జరిగింది. అటువంటి రిప్లయ్ శాసన సభ చరిత్రలో ఎప్పుడూ లేదు. ఎప్పుడూ గవర్నమెంట్ తన రిప్లయ్ ఇస్తుంది. But, the State Government is not supposed to discharge post-man duty. ఆ కంపెనీ ఈ రకంగా చెప్పింది కాబట్టి మీకు చెబుతున్నానని చెప్పారు, ఒ.కె. కంపెనీ చెప్పిన దానికి మీరు స్టికాన్ అయి వున్నారా ? ఇప్పటికిప్పుడు మీరు 5 నిమిషాలలో రెండు రిప్లయ్స్ ఇచ్చారు. నిన్న వేరే రిప్లయ్ ఇచ్చారు మంత్రి గారు.

MR. CHAIRMAN: Still you are going on discussing the same subject.

మ.12.30

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్ దీని మీద చర్చ జరగాలి. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ఇస్యూ. రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేసి బ్రాహ్మణి స్టీల్స్‌ను తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కడం జరిగింది. అక్కడ స్టీల్ ప్లాంట్ రావాలని మేము ఆకాంక్షిస్తున్నాం. కానీ అతను చీట్ చేసి అక్కడున్న

ఐరన్ ఓర్‌ను తీసుకుని మొత్తం ఓర్‌ను అమ్మేసి కొన్ని లక్షల కోట్ల రూపాయలు సంపాదించాడు. అంత సంపాదించిన తరువాత ఇంక ఆయనేమి స్టీల్ ప్లాంటును ప్రారంభిస్తాడు? కాబట్టి ల్యాండ్ రెస్యూమ్ చేసుకుంటారా, లేదా? ల్యాండ్ రెస్యూమ్ చేసుకున్న తరవాత మీరు అడ్వర్టయిజ్‌మెంటు ఇవ్వండి. లోకల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ని పిలవండి. అడ్వర్టయిజ్‌మెంటు ఇస్తే వస్తారు, స్టీల్ ప్లాంటును నిర్మిస్తారు. అంతే గానీ ఇతనికే మరలా ఇవ్వడం, మళ్లీ షోకాజ్ నోటీస్ ఇవ్వడం ఇది సరియైన విధానం కాదు.

MR.CHAIRMAN: No further discussion on this subject.

శ్రీ బి.చెంగల్రాయుడు : సార్, ఒక్క నిమిషం. ప్రతిపక్షం వాళ్లు చేస్తున్న ఎలిగేషన్స్ ఏదన్నా ఉంటే పేపర్లన్నీ చూసిన తరువాత అందరు అపోజిషన్ లీడర్లను పిలిచి, మినిస్టర్‌ను పిలిచి ఒక డెసిషన్ తీసుకుంటామని మీరు చెప్పారు. నేను నోరు మూసుకుని కూర్చున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మాట్లాడుతున్నారు కదా?

శ్రీ బి.చెంగల్రాయుడు : మీరు ఇప్పుడు పర్మిషన్ ఇచ్చారు కాబట్టి నేను చెబుతున్నాను. సార్ కడప జిల్లా చాలా బ్యాక్‌వర్డ్ ఏరియా. ముఖ్యంగా జమ్మలమడుగు చాలా........

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

సార్ దాని మీద ఇంతకు ముందే హౌజ్ కమిటీ వేశారు సార్. నన్ను చెప్పనీయండి.

(అంతరాయం)

శ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి : అధ్యక్షా, వీరభద్రరావు గారు గతంలో మంత్రిగా కూడా పని చేశారు. ఆయన రెండు ప్రశ్నలు అడిగారు. ఒకటి ల్యాండ్ రెస్యూమ్ చేయమని అంటున్నారు. గతంలో నేను రెవెన్యూ మంత్రిగా పనిచేశాను. ఒకసారి ల్యాండ్ alienate చేసిన తరువాత without assigning any reason we cannot resume any land. మీ దగ్గరున్న సమాచారమే కరెక్ట్ అయితే ఆ ల్యాండ్‌ను యాక్సెస్ బ్యాంకులో కుదువ పెట్టి డబ్బు తెచ్చి ఉంటే రెస్యూమ్ చేయడానికి అసలు వీలు కాదు. కాబట్టి రెస్యూమ్ చేయడానికి ల్యాండ్ resumption అనేది వీలు కాదు. ఆ ల్యాండ్ కు వాళ్ల లైసెన్సు ఉండగానే మీరేమంటున్నారంటే(ప్రతిపక్ష సభ్యులు) పేపర్ అడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చి స్టీల్ ఇండస్ట్రీస్ కు పిలవమంటున్నారు. At this juncture, that is also not possible. నేను అనేది ఒకటే, I am not defending the company. కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోని మా ప్రభుత్వం అక్రమార్కులెవ్వరినీ డిఫెండ్ చేయదు. అది వంద శాతం నిజమని చెబుతున్నాను. అయితే నేను కోరేది ఒక్కటే. మా జిల్లాలో ఆ ఇండస్ట్రీ కావాలి. ఆ ఇండస్ట్రీ రావడానికి ప్రభుత్వం వైపు నుంచి we will explore all the possibilities. The Hon'ble Minister would explore all the possibilities that are legally permissible and accordingly initiate action as to how to get the said Steel Industry in the same place whether it would be by M/s. Brahmini Steels Company or by some other company మాకు ఆ ఇండస్ట్రీ కావాలి. దాని కోసం దయచేసి నేను ఒక్కటే

కోరుతున్నాను. సభ జరగనీయండి. అరగంట చర్చకు మీరు ఎప్పుడైనా సరే అనుమతివ్వండి. మంత్రి గారు జవాబు చెబుతారు. మాకు ఎవర్నీ డిఫెండ్ చేయాల్సిన అవసరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రి గారి అభిప్రాయం చెప్పారు. మేము కూడా అక్కడ ఇండస్ట్రీ రావాలనే కోరుకుంటున్నాం. అయితే అదే గాలి జనార్ధన్ రెడ్డికి ఆ ఇండస్ట్రీ వెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్లుగా ఉంది. ఆయన రూ. 1200 కోట్లు పెట్టుబడి పెట్టారు. లక్ష కోట్ల రూపాయలకు ఆయన అమ్ముకోబోతున్నాడు. దానికి ఈ గవర్నమెంటు అనుమతిస్తుందా?

శ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి : అధ్యక్షా, లీగాలిటీస్ ఉన్నాయి. Without serving a notice in advance, nothing can be done. నోటీస్ ఇవ్వాలి, లీగల్‌గా ప్రొసీడ్ కావాలి. గాలి జనార్ధన్‌రెడ్డికివ్వాలని మాకేమీ లేదు సార్.

(టిడిపి సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : డిస్కషన్ అంటే మరలా రిప్లై వస్తుంది. Under the prevailing circumstances, either I can adjourn the House or we all can sit together and decide as to when to take-up this subject for discussion. As suggested by the Members, I will also examine the records and take necessary action. When the matter is not permitted for discussion, what is the use of raising several issues pertaining to the same subject? ఏదో మీ అభిప్రాయం చెప్పారు.

(శ్రీ చేరుపల్లి సీతారాములు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : నేను అవకాశం ఇవ్వను. ఆ విషయం అయిపోయింది. I will go through the Rules, Records and notice and then I will talk to every one of you and take all of you into confidence and then take a decision. What more else? నేను సభను వాయిదా వేస్తాను. ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు పెట్టుకుని మాట్లాడుకుందాం. ఇప్పుడు దీని మీద చర్చ చేపడితే అటు ఇది కాదు, ఇటు ఎజెండా పూర్తి కాదు. Are you ready for adjourning the House for tomorrow or to allow the Business as per the Agenda, లేదా అరగంట చర్చకు నోటీస్ ఇవ్వండి. అది ఎగ్జామిన్ చేసి I will talk to you and then take a decision. మీకు, నాకు, సభకు ఎక్కడో ఒకచోట రాజీ మార్గం ఉండాలి. లేకపోతే కష్టం కదా? The Government has also informed that the decision in respect of this subject is left to the discretion of the Chair.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇప్పుడే చెప్పమని చెప్పండి సార్. చర్చ చేయమని చెప్పండి. లేదా హౌస్ కమిటీని వేయమనండి. కలెక్టర్ గారు అట్లా చెప్పారు, ఇట్లా చెప్పారు, మీరు చెప్పింది నిజమైతే ఇట్లా చేస్తాం ఇవన్నీ ఎందుకు? నిజా నిజాలు తెలుసుకోవడానికి హౌస్ కమిటీని వేయమనండి. రెండు నెలల్లో రిపోర్టు సబ్‌మిట్ చేసే కండిషన్ మీద హౌస్ కమిటీని వేయమని చెప్పండి. Differences of opinion have arisen among all of us. ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. The Government has not examined the matter thoroughly.

శ్రీ బి.చెంగల్రాయుడుః హౌస్ కమిటీ రిపోర్టులు కోల్డ్ స్టోరేజీలో ఉన్నాయండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావ ః గవర్నమెంటు అసలు సమాధానమే ఇవ్వలేదు. బ్రాహ్మణి మేనేజిమెంటు తరపున సమాధానం చెప్పారు తప్ప అసలు సమాధానం రాలేదు. ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

MR.CHAIRMAN: Veera bhadra Rao garu, as I have already informed you, we will take up this matter at a latter stage. When I am not winding up the said matter, why do you bother?

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్ ఇప్పుడు చెప్పకపోతే మరలా దీన్ని పక్కన పెట్టేస్తారు సార్. కర్ణాటకకు చెందిన వ్యక్తి.......

MR.CHAIRMAN: Nothing will go on record.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఇప్పుడు వదిలేస్తే మళ్లీ దీన్ని పక్కన పెట్టేస్తారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయం. కర్ణాటకకు చెందిన వ్యక్తి రాష్ట్ర ప్రయోజనాలను దోపిడీ చేస్తుంటే మనం ప్రేక్షకుల్లాగా చూస్తూ ఉంటే ఎట్లా? సభలో మనమే న్యాయం చేయలేకపోతే ఎట్లాగండీ? మంత్రి గారిలో చిత్తశుద్ధి లేదు. విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్‌కు 19 సంవత్సరాలు పట్టిందంటే దీన్ని కూడా 19 సంవత్సరాలకు ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. మంత్రి గారి అభిప్రాయం చాలా స్పష్టంగా తెలుస్తున్నది.

(అంతరాయం)

DR. (SMT.) J.GEETHA REDDY: I am objecting to their comments.
మ.12.40

Dr. J. GEETHA REDDY: He is a very senior man. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ చెప్పాల్సిన బాధ్యత నాకు ఉంది. Something has happened in the State. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గురించి చెప్పాల్సిన బాధ్యత నాకు ఉంది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

చెప్పినంతమాత్రాన ఎవరినో వెనుకేసుకొని వస్తున్నామని కానే కాదు. మేము ఎవరినీ వెనుకేసుకొని రావడం లేదు. Government has every responsibility to tell the facts. ఫ్యాక్ట్స్ మీకు చెబుతున్నాము మరి ఎందుకండీ బాధ.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : 19 సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇస్తారా ?

డాక్టర్ జె.గీతారెడ్డి : చూడండి this was an example which I have quoted was a fact in the State. మీ అందరికీ తెలిసిందే. That was a four million tones factory.

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు ఆ మాట చెప్పి ఇందిరాగాంధి గారిని అవమానపరుస్తున్నారు.

డాక్టర్ జె.గీతారెడ్డి : ఫ్యాక్ట్స్ అండీ, Whatever the reasons.......

శ్రీ దాడి వీరభద్రరావు : ఇందిరాగాంధి గారిని అవమానపరుస్తోంది ఈ ప్రభుత్వం.

(ప్రతిపక్ష సభ్యులు 'Shame, shame' అనే నినాదాలు చేశారు)

డాక్టర జె.గీతారెడ్డి : మీరు అనవసరంగా ఇలా అనడం టోటల్‌గా తప్పుపడతాను. నేను కాదు, మీరు ఇందిరాగాంధిగారిని అవమానపరుస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు 'Shame, shame' అనే నినాదాలు చేశారు)

MR CHAIRMAN : Now, the House is adjourned for 15 minutes.

( The House then adjourned at 12.41 p.m.)

మ1.20

(THE HOUSE REASSEMBLED AT 1.28 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, we will take-up Item Nos. III and IV of Agenda.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మేము డిమాండ్ చేసేదేమంటే ఇది విధాన నిర్ణయం కాబట్టి ముఖ్యమంత్రిగారు వచ్చి సమాధానం చెబితే బాగుంటుంది. ఇందులో సిబిఐ ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా ఉన్నది కనుక ముఖ్యమంత్రిగారు వచ్చి సమాధానమిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ! సిఎం గారు బిజీగా ఉన్నారని ఇంతకుముందు హెల్త్ మినిస్టరు గారు చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ముఖ్యమంత్రిగారు వచ్చి దీనికి సమాధానం ఇస్తే ప్రజలకు స్పష్టత ఉంటుంది. దీనిపై కొంత క్లారిటీ కావాలి. నిర్ణయం తీసుకోవాలి కాబట్టి ముఖ్యమంత్రిగారిని సభకు రప్పించవలసిందిగా తమను కోరుతున్నాము సార్. అంతవరకూ సభను వాయిదా వేయించండి.

మ.1.30,

SRI PUVVADA NAGESWARA RAO: Sir, something fishy has happened. The way the answer has come out, has created such doubt. It has to be clarified by the Hon'ble Chief Minister.

---INTERRUPTION--

I think Sir, tomorrow, we can take it up at 10.00 A.M.

MR. CHAIRMAN: No discussion on this. I am not allowing anyone….otherwise I will adjourn again. I have given the ruling. That's all. ఏమి డిస్కషన్ చేస్తారు ? ఉదయం నుంచీ ఇదే జరుగుతుంది.

---INTERRUPTION--

No mike to on this item to any body, including me…..I am not an exception to the Rule….because we have been discussing this since morning. Everybody knows bout this……This is not good. దేనికైనా లిమిటేషన్స్ ఉండాలి. Petition by Sri Krishna Reddy garu.

## PRESENTATION OF PETITIONS

శ్రీ టి.జి.వి. క్రిష్ణారెడ్డి: అధ్యక్షా, పుష్పగిరి మఠం ల్యాండ్స్ మార్కెట్ వాల్యూకి కొనుక్కోడానికి small farmers పిటీషన్ ఇచ్చారు. అలాగే దాచేపల్లి మండలం బట్రుపాలెంలో గ్రామ సర్పంచి ఇచ్చారు ఈ రెండు సమస్యలు మీకు ఇస్తునాను.

(ఆ సందర్భంలో పిటీషన్లను గౌరవ ఛైర్మన్ కు అందచేయడం జరిగింది)

## CONDOLENCE MOTIONS

MR. CHAIRMAN: There are two condolence motions. One is on account of the death of Sri Yarlagadda Venkata Krishna Rao Garu, and the other is on account of the death of Sri Racham Reddy Venkata Rayadu ఈ రెండూ కూడా తీర్మానం చేసినతరువాత I think we can then adjourned the House .

## <u>సంతాప ప్రతిపాదన</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ యార్లగడ్డ వేంకట కృష్ణారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

స్వాతంత్ర సమరయోధులు శ్రీ యార్లగడ్డ వేంకట కృష్ణారావు గారు 1916 సంవత్సరము డిశబర్ 1వ తేదీన పెద్దపుట్పల్లి గ్రామము, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లాలో జన్మించారు. వీరు 1967-1978 సంవత్సరములో శాసన పరిషత్తు సభ్యులుగా ఉన్నారు. వీరు అఖిల భారత కిసాన్ సభకు ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి అధ్యక్షులుగా, విశాలాంధ్ర విజ్ఞానసమితి అధ్యక్షులుగా పనిచేశారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2010 సంవత్సరము డిశంబర్ 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 96 సంవత్సరములు.

## <u>సంతాప ప్రతిపాదన</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ రాచంరెడ్డి వేంకటరాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ రాచంరెడ్డి వేంకటరాయుడు గారు 1938 సంవత్సరము అక్టోబరు, 30 వ తేదీన బుక్కపట్నం, అనంతపూర్ జిల్లాలో జన్మించారు. వీరు 1982-1985 సంవత్సరములో శాసన పరిషత్తు సభ్యునిగా ఎన్నికైనారు. వీరు చాలా కాలము న్యాయవాదిగా తమ సేవలందించారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2011 సంవత్సరము ఫిబ్రవరి 3వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములపాటూ మౌనం పాటిద్దాము.

(The House then observed TWO minutes' silence)

MR. CHAIRMAN: Short discussions, we will take-up tomorrow. Now, the House is adjourned to meet again at 10.00 A.M. on 10.03.2011.

(The House then adjourned at 1.30 PM to meet again on Thursday, 10.03.2011)